



# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY








SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 | సంచిక : 47 | అమలాపురం | ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ | శుక్రవారం | 25 | అక్టోబర్ | 2024 | పేజీలు : 12 | వెల : 2/-




# గీత దాటితే తాటతీస్తా!

## త్వరలో ఐదుగురితో కమిటీ..!

- వైసీపీ తరహా దందాలు చేయొద్దు
- ప్రభుత్వానికి చెడ్డపేరు తేవొద్దు
- పనితీరుపై ప్రజాభిప్రాయ సేకరణ
- కూటమి ప్రభుత్వంలో కక్షసాధింపు చర్యలుండవు
- తప్పుచేసిన వారిని వదిలిపెట్టం
- ముఖ్యమంత్రి చంద్రబాబు

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

ఏపీలో తాజాగా అధికారం చేపట్టిన తెలుగుదేశం పార్టీకి ఇప్పుడు సొంత ఎమ్మెల్యేల నుంచి తలనొప్పులు తప్పడం లేదు. ముఖ్యంగా కొందరు ఎమ్మెల్యేల వ్యవహారశైలి, వారు చేస్తున్న వ్యాఖ్యలు పార్టీకి, ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తున్నాయని సీఎం చంద్రబాబు భావిస్తున్నారు. వీరి తీరుపై ఆగ్రహంగా ఉన్న చంద్రబాబు.. ఇప్పటికే ప్రతీ కేబినెట్ భేటీలోనూ వీరిని కంట్రోల్ చేయాలని మంత్రులకు సూచనలు చేస్తూనే ఉన్నారు. దీంతో పాటు ఇప్పుడు మరో కొత్త నిర్ణయం తీసుకోబోతున్నారు. రాష్ట్రంలో టీడీపీ ఎమ్మెల్యేల వివాదాలకు చెక్ పెట్టేందుకు ఐదుగురు సభ్యులతో ఓ కమిటీ ఏర్పాటు చేయాలని చంద్రబాబు భావిస్తున్నట్లు తెలిసింది. ఇప్పటికే పలుమార్లు భేటీలు నిర్వహించడంతో పాటు బహిరంగంగానే వీరికి హెచ్చరికలు చేస్తున్నప్పటికీ ఎలాంటి ప్రయోజనం ఉండటం లేదని చంద్రబాబు అసంతృప్తిగా ఉన్నారు. పార్టీలో 15-20 మంది ఎమ్మెల్యేలు ఇలా వివాదాస్పద వ్యాఖ్యలు చేయడమో, ఇసుక, మద్యం అక్రమాల్లో తలదూర్చడమో చేస్తున్నట్లు తెలుస్తోంది. " కుప్పం టీడీపీ నేత రాసలీలలు మిగతా 2లో..



### వైఎస్ జగన్‌కు

# షర్మిల కౌంటర్

**ఎవరి ఇంట్లో చెల్లిని, తల్లిని కోర్టుకు ఈడ్చారు..?**

**ప్రతీ ఇంట్లో తల్లి, చెల్లిని కోర్టుకు ఈడ్చుతున్నారా : వైఎస్ షర్మిల**

**వైఎస్ కుటుంబంలో జగన్, షర్మిల మధ్య ఆస్తి తగాదాలు**

**ఆస్తులపై ప్రేమతో రక్త సంబంధం, అనుబంధాలు**

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** ఆస్తుల వివాదంపై వైఎస్ షర్మిల స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. సామాన్యం అంటూనే, తల్లిని, చెల్లిని కోర్టుకి ఈడ్చారని అన్నారు. "ఇది సామాన్య విషయం కాదు జగన్ సార్' అంటూ కౌంటర్ ఇచ్చారు. దీంతో వైఎస్ ఫ్యామిలీలో మిగతా 2లో..

### సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా

# సంజీవ్ ఖన్నా..!



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా నియామకం అయ్యారు. భారత తదుపరి ప్రధాన న్యాయ మూర్తిగా జస్టిస్ సంజీవ్ ఖన్నా నియామకాన్ని ధృవీకరిస్తూ కేంద్ర ప్రభుత్వం అధికారిక ప్రకటన విడుదల చేసింది.సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్ మిగతా 2లో..

# శరద్‌కు సుప్రీం షాక్ !



## అజిత్ పవార్‌కు బిగ్ రిలీఫ్..!

**ముంబై :** మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల వేళ కీలక పరిణామం చోటు చేసుకుంది. రాజకీయ కురువృద్ధుడు, ఎన్సీపీ అధినేత శరద్ పవార్ కు ఇవాళ సుప్రీంకోర్టు భారీ షాకిచ్చింది. ఆయన పార్టీకి ప్రస్తుతం ఉన్న గడియారం గుర్తును మిగతా 2లో..

### జానీమాస్టర్‌కు

# బిగ్ రిలీఫ్

## తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు..!



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :**

టాలీవుడ్ కొరియో గ్రాఫర్ జానీ మాస్టర్ కు ఇవాళ తెలంగాణ హైకోర్టులో భారీ ఊరట లభించింది. తన దగ్గర పనిచేస్తున్న జూనియర్ కొరియోగ్రాఫర్ పై లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న జానీ మాస్టర్ బెయిల్ కోసం తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపిన హైకోర్టు.. ఇవాళ కీలక తీర్పు మిగతా 2లో..

## శంఖవరంలో "శ్రీకిరణ్" నేత్ర వైద్య శిబిరాలు



4

### సైకిల్ గుర్తుపై

# కాంగ్రెస్ అభ్యర్థులు


## ఇండియా కూటమి ఇంట్రస్టింగ్ స్టెప్!



**లక్నో :** సార్వత్రిక ఎన్నికల అనంతరం హర్యానా, జమ్మూకశ్మీర్ ఎన్నికలు పూర్తయిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇప్పుడు ఉప ఎన్నికల సీజన్ మొదలైంది. ఇందులో భాగంగా కేరళలోని వయనాడ్ లోక్ సభ స్థానానికి నవంబర్ 13న ఉప ఎన్నిక జరగనుంది. ఇదే సమయంలో ఉత్తరప్రదేశ్ లోనూ ఉప ఎన్నిక జరగనుంది. ఈ సమయంలో మిగతా 2లో..

### ఇందిర రాజ్యం

# ప్రియాంక తెస్తారా ?



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :**

'అచ్చం నాయనమ్మ పోలిక ఆమెను భారత దేశ రాజకీయాల్లో బల మైన నేతగా నిలబెట్ట వచ్చు. అయితే దానికి ఆమె శక్తిసామర్థ్యాలు మరింత రాణింపు అవసరం. ప్రియాంకా గాంధీ గురించే ఇదంతా. ఆమె కాంగ్రెస్ రాజకీయాలకు కొత్త అంటే కానే కాదు. ఆమె చాలా ఏళ్ళుగా తెర వెనక ఉంటూ తెర ముందుకు కూడా వచ్చి చాలా ఏళ్ళు అయింది. ఆమె రాహుల్ గాంధీకు బ్యాక్ బోన్ గా ఉంటున్నారు. అన్న రాహుల్ గాంధీ తో పాటుగానే ఆమె కూడా తనదైన తీరులో రాజకీయాల్లో రాణిస్తూ వస్తున్నారు. తన తల్లి సోనియాగాంధీ మిగతా 2లో..

### జనసేనలోకి

# సుచరిత



ఈ ఏడాది మేలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో వైసీపీ ఘోర ఓటమి పాలయిన సంగతి తెలిసిందే. దీంతో పలువురు ఎంపీలు, ఎమ్మెల్సీలు, మేయర్లు, మునిసిపల్ చైర్మన్లు, మాజీ ఎమ్మెల్యేలు ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. వైసీపీని వీడినవారంతా టీడీపీ, జనసేన పార్టీల్లో చేరిపోయారు. తాజాగా ఆంధ్రప్రదేశ్ మహిళా కమిషన్ మాజీ చైర్ పర్సన్, వైసీపీ కీలక నేత అయిన వాసిరెడ్డి పద్మ వైసీపీకి గుడ్ బై చెప్పిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మరో కీలక మహిళా నేత వైసీపీకి గుడ్ బై చెబుతారని టాక్ నడుస్తోంది. హెూం శాఖ మాజీ మంత్రి, గుంటూరు జిల్లా మిగతా 2లో..

### నోటితో కాదు.. లీగల్ నోటీసుతో

# రాజకీయం!

## నువ్వు ఆరోపిస్తే నేను నోటిసిస్తా..

## కేటీఆర్ అటు సురేఖకు ఇటు సంజయ్‌కు



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్**

రాజకీయాలంటే ఒక ప్పుడు ఎంతో హుందా తనంతో ఉండేవి. ప్రత్యర్థులు వయసులో చిన్నవారైనా.. గౌరవ ప్రదమైన సంబోధన ఉండేది.. అసెంబ్లీలో అయితే సభా వ్యవహారాలు మరింత హుందాతనంతో సాగేవి. ఇక బయట విషయానికి మిగతా 2లో..

### రోడ్డెక్కిన పోలీసుల భార్యలు

# వన్ స్టేట్ - వన్ పోలీస్




**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కార్యక్రమాలు జరుగుతున్న వేళ తెలంగాణ రాష్ట్రంలోని పోలీస్ కుటుంబాలు రోడ్డు ఎక్కటం, వన్ స్టేట్ వన్ పోలీస్ నినాదాలతో హెూరెత్తించడం రాష్ట్రవ్యాప్తంగా మిగతా 2లో..

### ఉద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి

# కీలక హామీ



**హైదరాబాద్, విశ్వంవాయిస్ న్యూస్ :**

కాంగ్రెస్ ప్రభుత్వం అధి కారంలోకి వచ్చాక తమ సమ స్యలను పట్టించుకోవడం లేదంటూ అసంతృప్తి వ్యక్తం చేసిన ఉద్యోగ సంఘాల ప్రతి నిధులతో తాజాగా, ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఉద్యోగ సంఘాల నేతలకు కీలక హామీ ఇచ్చినట్లు తెలిసింది. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ఉద్యోగ సంఘాల నేతలతో చర్చలు జరిగాయి. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్(టీజీవో) ఉద్యోగుల జేఏసీ ప్రతినిధులకు సీఎం రేవంత్ రెడ్డి సమస్యల పరిష్కారంపై హామీ ఇచ్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగోలేదని.. ప్రభుత్వానికి సహకరించాలంటూ ఉద్యోగులను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. అన్ని సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తామన్నారు. సబ్ కమిటీ చైర్మన్‌గా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క.. మంత్రులు శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ సభ్యులుగా మిగతా 2లో..

(మొదటిపేజీ తరువాయి)

## తాటతీస్తా !

వీడియో లీక్" వీరికి అడ్డుకట్టే వేయడంతో పాటు ఎప్పటికప్పుడు ఎమ్మెల్యేల పనితీరు మదించి, వారిని గాడిన పెట్టేందుకు వీలుగా టీడీపీ సీనియర్లతో ఓ కమిటీ ఏర్పాటు చేసేందుకు చంద్రబాబు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యేలు గీత దాటితే వేటు పడుతుందన్న హెచ్చరికలు వారికి పంపాలన్నది చంద్రబాబు ఉద్దేశంగా కనిపిస్తోంది. ఐదుగురు పార్టీ సీనియర్లతో ఈ కమిటీ ఏర్పాటు చేసే అవకాశాలున్నాయి. ఈ కమిటీ క్యాడర్ ను పట్టించుకోకుండా ఉండిపోతున్న ఎమ్మెల్యేలను సైతం గుర్తించనుంది.

**జగన్ ఏంటీ చిల్లర రాజకీయం : చంద్రబాబు ఫైర్..!**

ఏపీలో వైఎస్ కుటుంబ ఆస్తుల పోరు తెలుగు రాష్ట్రాల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలో సీఎం చంద్రబాబు కూడా ఇవాళ దీనిపై స్పందించారు. తల్లికి, చెల్లికి ఆస్తి ఇవ్వడానికి కండిషన్లు పెట్టే జగన్.. ప్రజలకు ఎలాంటి కండిషన్లు పెడతారో అని సీఎం చంద్రబాబు ఇవాళ వ్యాఖ్యానించారు. నువ్వు మాట్లాడకపోతే ఆస్తి ఇస్తాను, మాట్లాడావు కాబట్టి వెనక్కి తీసుకుంటున్నానంటూ ఎన్సీఎల్టీలో కేసు వేసే వాళ్లు మనకు కావాలా అని చంద్రబాబు ప్రశ్నించారు. జగన్ ఏం కంట్రోల్ చేస్తారు, ఎవరిని కంట్రోల్ చేస్తారని చంద్రబాబు అడిగారు. ఇలాంటి వ్యక్తులతో రాజకీయం చేస్తానని తాను జీవితంలో అనుకోలేదన్నారు. గతంలో రాజకీయ నేతలతో పోరాటం చేసానని, సిద్ధాంతం పరంగా, అభివృద్ధి పరంగా పోరాటాలు చేశానని గుర్తుచేసుకున్నారు. విపక్షంలో ఉండగా తాము ఎన్నో పోరాటాలు చేశామని, అందులో తప్పులేదని చంద్రబాబు తెలిపారు. ఇదేంటీ చిల్లర రాజకీయాలని చంద్రబాబు ప్రశ్నించారు. తండ్రి సంపాదించిన ఆస్తి ఆయన భార్యకు రాదా అని విజయమ్మ విషయంలో చంద్రబాబు జగన్ ను ప్రశ్నించారు.

## షర్మిల కౌంటర్

ఆస్తుల వివాదం తారాస్థాయికి చేరినట్లు అయింది. తన ఫ్యామిలిలో ఆస్తుల వివాదంపై వైఎస్ షర్మిల స్పందించారు. తమ ఉద్దేశ్యం కూడా గొడవలు పెట్టుకోవాలని కాదని చెప్పారు. సామరస్యంగా, నాలుగు గోడల మధ్య పరిష్కరించుకోవాలని తెలుసన్నారు. "కానీ ఇది సామాన్యం అంటూనే.. అన్ని కుటుంబాల్లో జరిగేది అంటూనే తల్లిని చెల్లిని కోర్టుకి ఈడ్చాడు. ఇది సామాన్య విషయం కాదు జగన్ సార్' అంటూ షర్మిల కామెంట్స్ చేశారు. ఇవాళ విజయనగరం జిల్లాలోని గుర్లలోపర్యటించిన వైఎస్ జగన్ ఆస్తుల వివాదంపై స్పందించారు. అందరి ఇళ్లలో ఇలాంటి సమస్యలు ఉంటాయని.. వాటిని చూపించి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ సమస్య వచ్చినా డైవర్ట్ చేస్తున్నారని ఫైర్ అయ్యారు. తన తల్లి, చెల్లి ఫొటోతో సమస్యలను డైవర్ట్ చేస్తున్నారని అన్నారు. కుటుంబ కలహాలు అందరి ఇళ్లల్లో సామాన్యంగా ఉండేవేనని.. ప్రతీ ఇంట్లో ఉన్న గొడవలే తమ ఇంట్లో ఉన్నాయని వ్యాఖ్యానించారు. ప్రచారం ఆపి ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని సూచించారు. వైఎస్ జగన్ చేసిన వ్యాఖ్యలపై షర్మిల పరోక్షంగా స్పందిస్తూనే%శ% కౌంటర్ ఇచ్చారు. సామాన్యం అంటూనే కోర్టుకు ఈడ్చారని అన్నారు. ఇది సామాన్యమేమి కాదంటూ కామెంట్స్ చేశారు. మొత్తంగా వైఎస్ ఫ్యామిలీలో ఆస్తుల వివాదం తారాస్థాయికి చేరినట్లు అయింది.

**వైఎస్ జగన్ పిటిషన్ :** ఏపీలో ఎన్నికల కంటే ముందు నుంచే వైఎస్ ఫ్యామిలీలో విభేదాలు తెరపైకి వచ్చాయి. వైఎస్ వివేకా హత్య కేసులో జగన్, అవినాశ్ రెడ్డి లక్ష్యంగా వైఎస్ షర్మిల ప్రశ్నలు సంధించారు. ఏకంగా కాంగ్రెస్ లో పార్టీలో చేరి కడప ఎంపీ అభ్యర్థిగా కూడా పోటీ చేశారు. ప్రస్తుతం పీసీసీ చీఫ్ గా కూడా షర్మిల ఉన్నారు. మరోవైపు అధికారం కోల్పోయిన జగన్ ప్రస్తుతం ప్రతిపక్ష స్థానంలో ఉన్నారు. రాజకీయంగా జగన్, షర్మిల మధ్య మాటల యుద్ధం సాగిన సంగతి తెలిసిందే. తాజాగా అన్నా చెల్లెళ్ల మధ్య లేఖ యుద్ధం కాస్త నేషనల్ కంపెనీ లా ట్రైబ్యునల్‌ను చేరింది. జగన్‌కు తెలియకుండా, అమోదం లేకుండా షేర్ల బదిలీ చేసుకోవడంతో వివాదం ముదిరింది. వైఎస్ జగన్‌కు ఆయన సోదరి షర్మిలకు మధ్య 2019లో ఆస్తి పంపకాలపై అవగాహన ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం ఇప్పటికే ఉన్న కోర్టు వివాదాలు కొలిక్కి వచ్చిన తర్వాత ఆస్తులు, కంపెనీలలో వాటాల బదిలీ జరుగుతుందని పేర్కొన్నారు. 2021 జులై 26న మరో గిఫ్ట్ డీడ్ రాసుకున్నారు. ఈ మేరకు సరస్వతీ పవర్ అండ్ ఇండస్ట్రీస్‌కు చెందిన షేర్లలో తమ వాటాలను వైఎస్ విజయమ్మ పేరిట, జగన్ సతీమణి భారతీ రెడ్డి బదిలీ చేశారు. 2019 ఆగస్టు 31న ఇద్దరి మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం మేరకు మొత్తం 13 ఆస్తుల పంపకాలకు ఇరువురు అంగీకరించారు. జగన్‌పై నమోదైన మనీ లాండరింగ్ కేసులతో పాటు దర్యాప్తు సంస్థల జప్తులో ఉన్న ఆస్తుల వ్యవహారం కొలిక్కి వచ్చిన తర్వాత వీటి పంపకాలు చేసుకోవాలని నిర్ణయించారు. 2021 మార్చిలో జగన్ చేసిన గిఫ్ట్ డీడ్ ఆధారంగా సరస్వతీ పవర్ అండ్ ఇండస్ట్రీస్‌కు సంబంధించిన షేర్లను షర్మిల తన పేరిట బదిలీ చేసుకున్నారు. షేర్ల బదిలీకి సంబంధించి గిఫ్ట్ డీడ్ ఆధారంగా షర్మిల తరపు ఆడిటర్ వాటిని ఆమె పేరిట బదలాయిస్తూ బోర్డు తీర్మానాన్ని ఆర్వోసీకి దరఖాస్తు చేసుకున్నారు. అదే సమయంలో సదరు ఆస్తులు ఈడీ జప్తులో ఉండటంతో కంపెనీ వ్యవహారాల శాఖ ఈడీకి సమాచారం అందించినట్టు తెలుస్తోంది. విషయం కాస్త జగన్ దృష్టికి రావటంతో..షేర్ల బదిలీపై ఆరా తీశారు. ఆగస్టు 27న షర్మిలకు రాసిన లేఖలో జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. రాజకీయంగా తనను ఇబ్బందులకు గురి చేసేలా విమర్శలు చేస్తున్న అంశాన్ని అందులో ప్రస్తావించారు. ఆస్తుల పంపకంపై ఒప్పందం కుదిరిన తర్వాత కూడా పలు సందర్భాల్లో దాదాపు రూ.200కోట్ల రుపాయల నగదును దశాబ్ద కాలంలో ఆమెకు చెల్లించినట్టు లేఖలో పేర్కొన్నారు. చెల్లెలిపై ప్రేమ, అప్యాయతతో ఆస్తుల పంపకానికి అంగీకరించినట్టు అందులో ప్రస్తావించారు.

ఇదిలా ఉండగానే జగన్ దంపతులు..ఎన్సిఎల్‌టిని ఆశ్రయించారు. తన సోదరి వైఎస్ షర్మిల, తల్లి విజయమ్మపై పిటిషన్ దాఖలు చేశారు. సరస్వతి పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్‌లో వాటాల కేటాయింపుపై వివాదం నెలకొంది. దీంతో జగన్.. ఎన్సిఎల్‌టిను ఆశ్రయించారు. సెప్టెంబర్ 10న ఎన్సిఎల్‌టిలో జాబితా చేయబడిన ఈ కేసు కంపెనీ చట్టంలోని సెక్షన్ 59 కింద దాఖలు చేయబడింది. ఈ కేసులో సరస్వతీ పవర్ అండ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్, వైఎస్ షర్మిల రెడ్డి, వైఎస్ విజయమ్మ, చగరి జనార్ధన్ రెడ్డి, యశ్వనాథ్ రెడ్డి కేతిరెడ్డితో పాటు రీజినల్ డైరెక్టర్ సౌత్ ఈస్ట్ రీజియన్, రిజిస్ట్రార్ ఆఫ్ కంపెన్స్ తెలంగాణ పేర్లను ప్రతివాదులుగా చేర్చారు. సరస్వతీ పవర్ అండ్ ఇండస్ట్రీస్ వృద్ధిలో తమ పాత్ర కీలకంగా ఉందని జగన్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. షర్మిలకు వాటాలు కేటాయించేందుకు తాము 2019 ఆగస్టు 21న అవగాహన ఒప్పందం (ఎంఓయూ)పై సంతకం చేశామని తెలిపారు. అయితే వాటా కేటాయింపు ఇప్పటికీ ఖరారు కాలేదని ఇది ప్రస్తుత వివాదానికి దారి తీసిందని పిటిషన్ లో ప్రస్తావించారు. పిటిషన్ ను స్వీకరించిన ఎన్సిఎల్‌టి ప్రతివాదులందరికీ నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను నవంబర్ 8, 2024కి షెడ్యూల్ చేసింది. ఈ కేసు దాఖలు నేపథ్యంలో సరస్వతి పవర్ మరియు ఇండస్ట్రీస్‌పై మాత్రమే కాకుండా వైఎస్ కుటుంబంలోని విబేధాలకు మరింత ఆజ్యం పోసినట్లు అయిందన్న చర్చ వినిపిస్తోంది.

## సంజీవ్ ఖన్నా..!

ఖన్నాను ఎంపిక చేయడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నాను భారత ప్రధాన న్యాయమూర్తిగా నియమించడం పట్ల కేంద్ర న్యాయ మరియు న్యాయ శాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ సంతోషం వ్యక్తం చేశారు. జస్టిస్ ఖన్నా నవంబర్ 11న భారతదేశ 51వ ప్రధాన న్యాయమూర్తిగా పదవీ బాధ్యతలు స్వీకరించనున్నారు. ఆయన ఏడు నెలల పాటు ఉన్నత న్యాయమూర్తి స్థానంలో బాధ్యతలను నిర్వర్తించనున్నారు. మే 13, 2025 వరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా సంజీవ్ ఖన్నా పని చేయనున్నారు. పదవీకాలం ముగిసిన చంద్రచూడ్ ..జస్టిస్ ఖన్నా పేరును సిఫారసు చేస్తూ కేంద్రానికి లేఖ రాశారు. దీంతో సంజీవ్ ఖన్నాను సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా ఎంపిక చేయడం జరిగింది.చంద్రచూడ్ తర్వాత అత్యంత సీనియన్ న్యాయమూర్తి కావడంతోనే సంజీవ్ ఖన్నాకు ఈ అవకాశం దక్కింది. "తెలంగాణ గ్రూప్ 1 అభ్యర్థులకు సుప్రీంకోర్టు షాక్-జీవో 29పై జోక్యానికి నో..!" చంద్రచూడ్ వారసుడిగా సంజీవ్ ఖన్నా ఎంపిక చేసినట్టు కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జస్టిస్ ఖన్నా జనవరి 18, 2019న ఢిల్లీ హైకోర్టు నుండి సుప్రీంకోర్టుకు పదోన్నతి పొందారు. పలు కీలక కేసుల్లో ఆయన భాగస్వామి అయ్యారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు అరవింద్ కేజ్రీవాల్, మనీష్ సిసోడియా, సంజయ్ సింగ్ బెయిల్ దరఖాస్తులకు సంబంధించి రాజకీయంగా సున్నితమైన అంశాలను జస్టిస్ ఖన్నా హయంలోనే పరిష్కరించపడ్డాయి. ఇక ఈవీఎం-వీవీపీఏటీ వ్యవహారంపై కూడా జస్టిస్ ఖన్నా నేతృత్వంలోనే విచారణ సాగింది. 100% ధృవీకరణ కోసం చేసిన అభ్యర్థనను తిరస్కరిస్తూ, తీర్పు తదుపరి భద్రతలను ప్రవేశపెట్టాలని జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ధర్మాసనం ఎలక్షన్ కమిషన్‌ను ఆదేశించింది. ఆర్టికల్ 370 మరియు ఎలక్టోరల్ బాండ్స్ కేసులలో జస్టిస్ సంజీవ్ ఖన్నా రాజ్యాంగ బెంచ్ నిర్ణయాలలో కూడా భాగమయ్యారు.

## శరద్‌కు సుప్రీం షాక్ !

తన పార్టీ నుంచి చీలిపోయి వేరు కుంపటి పెట్టుకున్న అజిత్ పవార్ వర్గానికి కేటాయిస్తూ సుప్రీంకోర్టు కీలక తీర్పు ఇచ్చింది. దీంతో ఎన్సీపీ వర్గపోరులో డిప్యూటీ సీఎం అజిత్ పవార్ కు భారీ ఊరట లభించినట్లయింది. నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ గడియారం గుర్తు అజిత్ పవార్ వర్గం వద్దే ఉంటుందని ఇవాళ సుప్రీంకోర్టు తీర్పులో పేర్కొంది. గతంలో ఎన్సీపి నుంచి విడిపోయిన అజిత్ పవార్ వర్గం తమకు మెజార్టీ నేతల మద్దతు ఉందని, కాబట్టి పార్టీ గుర్తు అయిన గడియారాన్ని తమకే కేటాయించాలని ఈసీని కోరింది. దీంతో ఈసీ కూడా వారికే కేటాయించింది. ఈసీ నిర్ణయాన్ని సవాలు చేస్తూ శరద్ పవార్ వర్గం సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

## కాంగ్రెస్ అభ్యర్థులు

ఇండియా కూటమి ఆసక్తికర నిర్ణయం తీసుకుంది. అవును... దేశంలో ఇప్పుడు ఉప ఎన్నికల సీజన్ స్టార్ట్ అయ్యింది. ఇందులో భాగంగా... ఉత్తర ప్రదేశ్‌లో తొమ్మిది అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నిక నవంబర్ 13న జరగనుంది. ఈ సమయంలో ఇండియా కూటమి అనూహ్య నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా.. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు కూడా సమాజ్ వాదీ పార్టీ "సైకిల్" గుర్తు మీద పోటీ చేయనున్నారు. ఈ మేరకు రాహుల్ గాంధీతో చర్చించిన పిమ్మట అఖిలేష్ యాదవ్ వెల్లడించారు. ఈ క్రమంలో... 9 అసెంబ్లీ స్థానాల్లోనూ 7 నియోజకవర్గాల్లో సమాజ్ వాదీ పార్టీ, 2 చోట్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సైకిల్ గుర్తుపైనే పోటీ చేయనున్నారు. ఈ సందర్భంగా స్పందించిన అఖిలేష్ యాదవ్... మేము రాజ్యాంగాన్ని, రిజర్వేషన్, సామరస్యాన్ని కాపాడాలని నిర్ణయించుకున్నాము.. బాపూ - బాబా సాహెబ్ - లోహియా కలల దేశాన్ని నిర్మించాలి" అని ఎక్స్ లోని పోస్ట్ లో పేర్కొన్నారు. ఇదే సమయంలో ఇండియా కూటమి అభ్యర్థులంతా సైకిల్ గుర్తుపైనే పోటీ చేస్తారనే విషయంపై స్పందిస్తూ... సీట్ల పంపకాల కంటే గెలుపే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ ఉప ఎన్నికల్లో ఇండియా కూటమి విజయంతో కొత్త అధ్యాయాన్ని లిఖించనుందని అన్నారు.

## ప్రియాంక తెస్తారా ?

గెలుపు కోసం 2019లో రాయబరేలో కలియతిరిగినా తన అన్న గెలుపు కోసం ఆమె 2024లో అంతే స్ఫూర్తితో పనిచేసినా ఆమె కాంగ్రెస్ పార్టీ నాయకురాలు మాత్రమే. ఇక యూపీలో కాంగ్రెస్ కి పునరుజ్జీవం తీసుకుని రావాలని ఆమె కొన్నాళ్ళ క్రితం తపన పడ్డారు. మొత్తం కార్యక్షేత్రాన్ని యూపీగానే చేసుకుని ఆమె తన వంతుగా కృషి చేశారు. అయితే దాని ఫలితాలు మాత్రం 2024 లోక్ సభ ఎన్నికల్లో కొంతవరకూ కనిపించాయి. 2019లో కోల్పోయిన అమేథీ కూడా ఈసారి కాంగ్రెస్ పరం అయింది. అయితే దానికి పొత్తులు కూడా మరో కారణం అని చెప్పవచ్చు. ఇవన్నీ పక్కన పెడితే ప్రియాంక గాంధీ ప్రసంగాలు బాగానే ఇస్తారు. జనంలోకి చొరవగా చొచ్చుకుని పోతారు. ఆమెకు జనాకర్షణ శక్తి కూడా ఉందని తెలుస్తోంది. అయితే ఇవే కాదు రాజకీయం అంటే ప్రత్యక్ష ఎన్నికల్లో పాలుపంచుకోవాలి. ఆ విధంగా ఆమె ప్రజా ప్రతినిధిగా నెగ్గి తనను తాను రుజువు చేసుకోవాలి. చట్ట సభలలో సైతం ఆమె తన టాలెంట్ ని చూపించాలి. అందుకే ఆమెను గతంలో అనేకసార్లు పోటీ చేయమని పార్టీ శ్రేణులు కోరాయి. అయితే షర్మిల అప్పట్లో పోటీకి దిగుతారు అని చివరి దాకా వినిపించినా కూడా అది అయితే జరగలేదు. ఆమె 2024 ఎన్నికల్లో రాయబరేలీ నుంచి పోటీ చేస్తారని కూడా చివరి దాకా వినిపించింది. అలా కాదు అమేథీ నుంచి ఆమె పోటీ చేస్తారు అని కూడా అనుకున్నారు. కానీ ఆమె ఇపుడు వయనాడ్ నుంచి పోటీ పడుతున్నారు. రాహుల్ గాంధీ రాజీనామాతో ఇక్కడ ఉప ఎన్నిక వచ్చింది. %ూశ్రీంశీ =ఝుం% - ట్రంప్ పై మాజీ మోడల్ గ్రోపింగ్ ఆరోపణలు... హారిస్ టీమ్ కి ఫోన్! ఇక ప్రియాంకా గాంధీ ఈ సందర్భంగా వయనాడ్ లో నిర్వహించిన సభ కూడా బాగానే సాగింది. అన్న రాహుల్ గాంధీతో కలసి ఆమె వచ్చారు. పవర్ ఫుల్ స్పీచ్ ఇచ్చారు. ఆమె విజయం మీద ఎవరికీ డౌట్లు లేవు. ఆ మీదట ఆమె చట్ట సభలలో అన్నకు తోడుగా ఏ విధంగా గళం వినీస్తారు అన్నది కూడా ఆసక్తికరంగా మారింది. మరో వైపు చూస్తే ప్రియాంకా గాంధీ వయనాడ్ ఎంపీగా గెలిచిన తరువాత కాంగ్రెస్ లో సమూలంగా మార్పులు వస్తాయని అంటున్నారు. అన్నతో పాటుగా ఆమె కూడా పార్టీని ముందుకు తీసుకుని వెళ్ళడంతో తన వంతు పాత్రను పోషిస్తారు అని అంటున్నారు. మొత్తం మీద చూస్తే ఇప్పటిదాకా ఇందిరమ్మ రాజ్యం తెస్తామని రాష్ట్రాలలో కాంగ్రెస్ నేతలు అంటూ వచ్చారు. ఇపుడు ప్రియాంకా గాంధీ ఆ మాట అంటే జనాలు నమ్మే అవకాశం ఉంది.

## బిగ్ రిలీఫ్

వెలువరించింది. గతంలో జానీ మాస్టర్ కు జాతీయ అవార్డు తీసుకోవడం కోసం మధ్యంతర బెయిల్ మంజూరు కాగా.. ఇప్పుడు హైకోర్టు మరో ఆదేశం ఇచ్చింది. మహిళా కొరియోగ్రాఫర్ తనపై చేసిన లైంగిక వేధింపుల నేపథ్యంలో పోలీసులు అరెస్టు చేయడంతో జైల్లో ఉన్న జానీ మాస్టర్ గతంలో హైకోర్టును ఆశ్రయించారు. తనకు బెయిల్ మంజూరు చేయాలని ఆయన హైకోర్టను కోరారు. అయితే జానీ మాస్టర్ పై వచ్చిన ఆరోపణలకు ఆధారాలు ఉన్నాయని, బెయిల్ ఇవ్వొద్దని ప్రాసిక్యూషన్ వాదించింది. అయితే హైకోర్టు మాత్రం జానీ మాస్టర్ కు బెయిల్ ఇచ్చేందుకే మొగ్గు చూపింది. "సెంట్రల్ జైలులోనే స్టార్ హీరో, బెయిల్ పిటిషన్ విచారణలో ట్విస్ట్ " ప్రస్తుతం చంచల్ గూడ జైల్లో ఉన్న జానీ మాస్టర్ కు రెగ్యులర్ బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు నిర్ణయం తీసుకుంది. అలాగే ఆయన బెయిల్ కు ఎలాంటి షరతులు కూడా విధించలేదు. దీంతో జానీ మాస్టర్ కు ఊరట లభించినట్లయింది. ఇప్పటికే జానీ మాస్టర్ పై కేసు, మీడియాలో జరుగుతున్న ప్రచారంతో ఆయన తల్లి నెల్లూరులో తీవ్ర అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చేరారు. అలాగే ఆయన భార్య కూడా తన భర్తపై జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని పదే పదే చెప్తున్నారు.

## కీలక హామీ

ఉద్యోగుల సమస్యలపై సబ్ కమిటీ ఏర్పాటు చేస్తామని సీఎం రేవంత్ తెలిపారు. కే కేశవరావు ప్రత్యేక ఆహ్వానితుడిగా సబ్ కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. రేపు సాయంత్రంలోపు డీఏలపై స్పష్టత ఇస్తామని ముఖ్యమంత్రి తలిపారు. సీఎస్ శాంతి కుమారి, ప్రభుత్వ సలహాదారు కే కేశవరావు, జేఏసీ ప్రతినిధులు చర్చల్లో పాల్గొన్నారు. దీపావళి తర్వాత శాఖల వారీగా ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో కేబినెట్ సబ్ కమిటీ సమావేశమై చరిస్తుందని సీఎం రేవంత్ తెలిపారు. జీవో 317పై సబ్ కమిటీ సమర్పించిన నివేదికపై కేబినెట్ సమావేశంలో చర్చించి నిర్ణయం తీసుకోనున్నట్లు తెలిపారు. సమావేశం అనంతరం జేఏసీ ప్రతినిధులు మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా అన్ని విషయాలను ఒకదాని తర్వాత ఒకటి పరిష్కరించుకుంటూ వస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారని చెప్పారు. ఉద్యోగుల సమస్యలు కూడా తనకు తెలుసని సీఎం చెప్పారన్నారు. ఒకటి రెండు రోజుల్లో ఒక నిర్ణయం తీసుకుని ప్రకటన చేస్తామన్నారని ఉద్యోగ సంఘాల ప్రతినిధులు వెల్లడించారు. బదిలీలు, ఉద్యోగుల సర్వీసు అంశాలను పరిష్కరిస్తామని, వాటితోపాటు మిగితా అన్ని సమస్యలపై చర్చిస్తామని ముఖ్యమంత్రి తెలిపారని చెప్పారు. ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను కూడా పరిష్కరిస్తామని సీఎం రేవంత్ చెప్పారని జేఏసీ ప్రతినిధులు తెలిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కతో మాట్లాడి ప్రకటన చేస్తామని సీఎం రేవంత్ చెప్పినట్లు జేఏసీ ప్రతినిధులు తెలిపారు..

## జనసేనలోకి సుచరిత

ప్రత్తిపాడు మాజీ ఎమ్మెల్యే మేకతోటి సుచరిత వైసీపీని వీడే ఆలోచనలో ఉన్నారని ప్రచారం జరుగుతోంది. ఆమె పవన్ కళ్యాణ్ నేతృత్వంలోని జనసేన పార్టీలో చేరతారని విశ్వసనీయ సమాచారం. మేకతోటి సుచరిత గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నుంచి మొదటిసారి 2009లో కాంగ్రెస్ పార్టీ తరఫున గెలుపొందారు. ఆ తర్వాత వైఎస్ జగన్ వైసీపీ ఏర్పాటు చేశాక 2011లో వైసీపీలో చేరారు. ఆయనకు మద్దతుగా తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. 2012 ఉప ఎన్నికలో ప్రత్తిపాడు నుంచి వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. 2014 ఎన్నికల్లో ప్రత్తిపాడు నుంచి పోటీ చేసి ఓడిపోయారు. మళ్లీ 2019లో వైసీపీ తరఫున సుచరిత విజయం సాధించారు. 2024 ఎన్నికల్లో సుచరితను తాడికొండ నుంచి పోటీ చేయించారు. ఈ ఎన్నికల్లో ఆమె ఓడిపోయారు. ఆమెపై టీడీపీ అభ్యర్థి శ్రావణ్ కుమార్ 39606 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 2019లో ఎన్నికల్లో గెలిచాక మేకతోటి సుచరిత వైఎస్ జగన్ కేబినెట్ లో తొలి రెండున్నరేళ్లు హోం శాఖ మంత్రిగా పనిచేశారు. జగన్ రెండో విడత మంత్రివర్గ విస్తరణలో ఆమెను పదవి నుంచి తప్పించారు. దీంతో నాడు సుచరిత ఆగ్రహం వ్యక్తం చేశారు. కేబినెట్ లో ఉన్న దళిత మంత్రులందరిని కొనసాగించి తనను మాత్రమే తప్పించడంపై ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుడే ఆమె వైసీపీకి గుడ్ బై కొడతారనే వార్తలు వినిపించాయి. అయితే వైసీపీ అధిష్టానం సుచరితను గుంటూరు జిల్లా వైసీపీ అధ్యక్షురాలిగా నియమించడంతో అప్పట్లో సర్దుకుపోయారు. మళ్లీ కొంతకాలానికే ఆమెను తప్పించి ఆ పదవిని డొక్కా మాణిక్యవరప్రసాద్ కు అప్పగించారు. దీంతో సుచరిత అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇక 2024 ఎన్నికల్లో ఆమె మూడుసార్లు గెలుపొందిన ప్రత్తిపాడు నుంచి కాకుండా తాడికొండ నుంచి ఆమెను పోటీ చేయించారు. వాస్తవానికి తాడికొండ నుంచి పోటీ చేయడం ఆమెకు ఇష్టం లేదనే వార్తలు వినిపించాయి. ఈ నేపథ్యంలో సుచరిత వైసీపీని వీడాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. ఆమె జనసేనాని పవన్ కళ్యాణ్ ను కలిసి జనసేనలో చేరతారని నియోజకవర్గంలో ప్రచారం జరుగుతోంది. గతంలోనూ ఓసారి ఇలాంటి వార్తలే వచ్చినప్పుడు సుచరిత వాటిని ఖండించారు. మరి తాజా ప్రచారంపై ఆమె ఎలా స్పందిస్తారనేది ఆసక్తికరంగా మారింది.

## రాజకీయం!

వస్తే రాజకీయ ప్రత్యర్థులు ఎంతటి వారయినా ఆప్యాయతతో కూడిన పలకరింపులు ఉండేవి. కానీ, రానురాను పరిస్థితులు మారాయి. కాలంతో పాటే నాయకుల తీరూ మారుతోంది. ప్రత్యర్థులను వ్యక్తిగతం టార్గెట్ చేయడం, వ్యక్తిగత విషయాల జోలికి వెళ్లడం, కుటుంబాలనూ వివాదాల్లోకి, ఆరోపణల్లోకి లాగడం పరిపాటిగా మారింది.

**నువ్వు ఆరోపిస్తే నేను నోటిసిస్తా..**

తెలుగు రాష్ట్రాల రాజకీయాలు ఏడాదిలో ఎంతో మారాయి. రెండు రాష్ట్రాల్లోనూ ప్రభుత్వాలు మారాయి. వరుసగా పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సర్కారుకు నిరుడు డిసెంబరులో ప్రజలు వీడ్కోలు పలికారు. మే నెలలో జరిగిన ఏపీ ఎన్నికల్లో వైఎస్ జగన్ సారథ్యంలోని వైసీపీని ఓడించి టీడీపీ-జనసేన-బీజేపీ కూటమికి ప్రజలు పట్టం కట్టారు. అయితే, అటు బీఆర్ఎస్, ఇటు వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు రాజకీయ ప్రత్యర్థులను వ్యక్తిగత శత్రువుల్లాగా చూశారన్న ఆరోపణలు, విమర్శలు వచ్చాయి. ఇప్పుడు అధికారం మారడంతో అవి ఆత్మరక్షణలో పడ్డాయి. ఈ క్రమంలో తమను లక్ష్యంగా చేసుకుని విమర్శలు చేస్తే నోటీసులు ఇచ్చేవరకు పరిస్థితి వెళ్లింది.

**కేటీఆర్ అటు సురేఖకు ఇటు సంజయ్‌కు**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆ పార్టీ ప్రభుత్వం ఉన్నప్పుడు అన్నీ తానై వ్యవహరించారు. దీంతో ప్రతిపక్షంలోకి వచ్చాక టార్గెట్ అయ్యారు. ఇటీవల తెలంగాణ మంత్రి కొండా సురేఖ.. కేటీఆర్ ను ఉద్దేశిస్తూ వ్యక్తిగతంగా తీవ్రమైన వ్యాఖ్యలు చేశారు. అవి సినిమా, రాజకీయ రంగాల్లో కలకలం రేపాయి. ఈ విషయంలో సురేఖకు కేటీఆర్ లీగల్ నోటీసులు పంపారు. పరువు నష్టం దావా వేశారు. తనకు సంబంధమే లేని ఫోన్ ట్యాపింగ్ పై అసత్యాలు మాట్లాడారని ఆరోపించారు. తన గౌరవానికి భంగం కలిగించాలనే లక్ష్యంతోనే అడ్డగోలుగా మాట్లాడారన్నారు. ఈ విషయం కోర్టుకు వెళ్లిన సందర్భంలోనే.. కేటీఆర్ కేంద్ర మంత్రి బండి సంజయ్ కూ లీగల్ నోటీసులు పంపారు. తనపై చేసిన కామెంట్లకు సంజయ్ బేషరతుగా క్షమాపణ చెప్పకుంటే పరువు నష్టం దావా వేస్తానన్నారు. ఈ నెల 19న సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. తాను డ్రగ్స్ తీసుకుంటానని, బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఫోన్ ట్యాపింగ్ కు పాల్పడ్డానంటూ తనపై తప్పుడు ఆరోపణలు చేశారని విమర్శించారు. అవి తన వ్యక్తిత్వాన్ని అవమానపర్చేలా ఉన్నాయని, నిరాధారమైన, పరువుకు నష్టం కలిగించేలా ఉన్నాయంటూ నోటీసులిచ్చారు. కాగా, అమృత్ పథకం టెండర్ల విషయంలో తన పరువుకు భంగం కలిగించేలా వ్యాఖ్యలు చేసిన కేటీఆర్ కు సృజన్ రెడ్డి ఇటీవల లీగల్ నోటీసులు ఇచ్చారు. బీఆర్ఎస్ పార్టీకీ నోటీసులు పంపారు. కేటీఆర్ మాత్రం.. సీఎం రేవంత్ తన బావమరిదితో లీగల్ నోటీసు పంపితే మాట్లాడడం ఆపబోమని వ్యాఖ్యానించారు. దీనికిముందు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు తెలంగాణ మంత్రి సీతక్క సైతం లీగల్ నోటీసులు పంపారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తనకు లీగల్ నోటీసులు పంపి కేటీఆర్ బెదిరించాలని చూస్తున్నారని మహబూబ్నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి గతంలో తెలిపారు. కాగా, తప్పుడు కథనం ప్రసారం చేసి తమ పరువుకు భంగం కలిగించారంటూ ఓ టీవీ చానల్, దాని సీఈవోకు బీఆర్ఎస్ పార్టీ లీగల్ నోటీసులు పంపింది. అయితే, తాజా నోటీసుల కంటే ముందే.. కేటీఆర్ ట్యాపింగ్ విషయంలో తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారంటూ కొండా సురేఖ, మరో ఇద్దరు కాంగ్రెస్ నేతలకు లీగల్ నోటీసులు పంపడం గమనార్హం.

## వన్ స్టేట్ - వన్ పోలీస్

ఆసక్తికరంగా మారింది. సమాజంలో శాంతిభద్రతలను పరిరక్షిస్తూ, ప్రజల జీవితాలకు, ఆస్తులకు రక్షణ కల్పిస్తున్న పోలీసుల సమస్యలపై పోలీసుల కుటుంబాలు రోడ్డు ఎక్కడంతో చర్చనీయాంశం అయ్యాయి. పోలీస్ కుటుంబాల ఆందోళనలు రాష్ట్ర ప్రభుత్వం శాంతి భద్రతలు కాపాడే పోలీస్ వ్యవస్థలోను ఒకే పోలీస్ విధానాన్ని అమలు చేయాలని రిజర్వుడు పోలీసులకు ప్రత్యేక నిబంధనలు సరికాదంటూ పెద్ద సంఖ్యలో బెటాలియన్ల కానిస్టేబుల్ ల కుటుంబ సభ్యులు ఆందోళనలు చేయడం తో అసలేం జరుగుతుంది అన్న ఆసక్తి అందరిలోనూ కనిపిస్తుంది. మొన్నటికి మొన్న వరంగల్ మామునూరు నాలుగో బెటాలియన్ పోలీసుల భార్యలు రోడ్డెక్కి ధర్నా చేశారు. "సైకిల్ పై పోలీసుల పెట్రోలింగ్.. అక్కడ వినూత్న ప్రయోగం!!" రాష్ట్రవ్యాప్తంగా బెటాలియన్ లలో పని చేసే పోలీస్ కుటుంబాల ధర్నా ఇక తాజాగా నల్లగొండ జిల్లాలో 12 వ బెటాలియన్ లో పోలీసుల కుటుంబాలు ఆందోళన నిర్వహించాయి. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో 17వ బెటాలియన్ పోలీసుల భార్యలు రోడ్డుపై ధర్నా నిర్వహించారు. మరోవైపు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలోని డిచ్ పల్లి ఏడవ బెటాలియన్ వద్ద కూడా పోలీసుల భార్యలు ధర్నా చేశారు. వన్ స్టేట్ వన్ పోలీస్ విధానం అమలుకు డిమాండ్ వారు ఆదిలాబాద్ పోరుబాటకు వెళ్తున్న మాజీ మంత్రి కేటీఆర్ ను అడ్డుకున్నారు. వారితో మాట్లాడిన కేటీఆర్ అసెంబ్లీలో వారి సమస్యలను లేవనెత్తుతామని హామీ ఇచ్చారు. ఇక రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తున్న పోలీస్ కుటుంబాలు రాష్ట్రమంతా ఒకే పోలీస్ విధానాన్ని అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. రిజర్వ్ పోలీసులు కూలీల కంటే ఘోరమా రిజర్వ్ పోలీసులను కూలీల కంటే దారుణంగా చూస్తున్నారని, సెలవులు ఇవ్వకుండా కుటుంబాలకు దూరంగా విధులు వేస్తున్నారని పోలీస్ కానిస్టేబుల్స్ కుటుంబాలు ఆరోపిస్తున్నారు. కానిస్టేబుళ్లను వెట్టిసాకిరి చేయిస్తూ కుటుంబానికి దూరం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తమ పిల్లలకు తండ్రి ప్రేమ దూరం చేస్తున్నారని మండిపడుతున్నారు. ' తెలంగాణ ఎస్సై, కానిస్టేబుల్ తుది ఫలితాలు విడుదల.." సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి రిజర్వ్ పోలీసుల బాధలను అర్థం చేసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డికి పోలీసుల భార్యలు విజ్ఞప్తి చేస్తున్నారు. మిగతా పోలీసుల మాదిరిగా తమ వారికి ఎందుకు విధులు కేటాయించకూడదని ప్రశ్నిస్తున్నారు. గతంలో 10 రోజులకు ఒకసారి ఇళ్ళకు వచ్చేవారని, ఇప్పుడు 20 రోజులు అయినా ఇళ్ళకు రావటం లేదని, వచ్చినా అర్ధరాత్రి కాల్ వచ్చినా వెళ్ళిపోవాలని, మాకు వ్యక్తిగత జీవితం లేదా అని ప్రశ్నిస్తున్నారు. ఒత్తిడి తెచ్చినా సరే ఆందోళనలు విరమించం అంటున్న పోలీసుల భార్యలు తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో ఉన్న పోలీస్ విధానాన్ని ఇక్కడ కూడా అమలు చెయ్యాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ఆందోళన చేస్తున్న పోలీస్ కుటుంబాల కారణంగా తమ వారిపై ఉన్నతాధికారులు ఒత్తిడి తెస్తున్నారని, అయినా సరే ఆందోళనలు విరమించేది లేదని పోలీసుల భార్యలు తేల్చి చెప్తున్నారు.



## ఇంకనుంచి ఒక క్లిక్తో..
# వంద రకాల సేవలు

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** ఏపీలో రేషన్ కార్డుల జారీ వివరాలు, రిజిస్ట్రేషన్ కు స్లాట్ బుకింగ్, పంటల మార్కెట్ ధరలు తెలుసు కోవడం, దైవదర్శనాల అందుబాటు, విద్యార్థుల హాజరులాంటి సేవలను ఇక నుంచి ఒక్క క్లిక్తో పొందొచ్చు. వాట్సప్ బిజినెస్ సర్వీసు వేదిక ద్వారా రాష్ట్ర ప్రభుత్వం నవంబరు 30నుంచి వాట్సప్ ద్వారా 100రకాల సేవలను అందించేందుకు చర్యలు చేపట్టింది. దీనికి సంబంధించి వాట్సప్ మాతృసంస్థ మెటాతో ప్రభుత్వం ఇప్పటికే ఒప్పందంకుదుర్చుకుంది.

## కాకినాడ - రాజమహేంద్రవరం కెనాల్ రోడ్డు అభివృద్ధి చేయడం తధ్యమన్న అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి



**అనపర్తి, విశ్వంవాయిస్ న్యూస్** అనపర్తి గ్రామపంచాయతీ కార్యాలయంలో R&B, NH అధికారులతో సమావేశమై కాకినాడ – రాజ మహేంద్రవరం కెనాల్ రోడ్డు అభివృద్ధి గురించి చర్చించిన అనపర్తి శాస నసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ సంద ర్భంగా అనపర్తి శాస నసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లా డుతూ రహదారి నిర్మాణానికి సంబంధించి పలు అంశాలపై వారితో చర్చించారు. సమావేశంలో R&B, NH అధికారులు నిక్కీ క్రూజ్, చక్రవర్తి, లోవరాజు, మను, రాంబాబు, అప్పారావు, అధికారులు పాల్గొన్నారు.

# ఎడిటర్ వాయిస్

EDITORIAL

## 75 సంవత్సరాల చైనా!

చైనా 2024 అక్టోబరు ఒకటి నుంచి ఏడు వరకు 75 సంవత్సరాల కమ్యూనిస్టు పాలన ఉత్సవాలు జరుపుకున్నది. మన దేశం రెండు సంవత్సరాల క్రితమే ఈ ఉత్సవాలను జరుపుకుంది. ఈ సందర్భంగా ప్రధాని మోడీ భారత ప్రపంచాధిపత్యం గురించి గొప్పగా చెప్పు కొచ్చారు. సాధిస్తే సంతోషమే. కానీ వాస్తవ పరిస్థితే వేరుగా వుంది. 'బిజినెస్ టుడే' పత్రిక కమ్యూనిస్టులది కాదు. 2024 ఆగస్టు 25న గత రెండు దశాబ్దాల్లో భారత్, చైనా ఆర్థిక వ్యవస్థలు ఎలా పనిచేసిందీ వివరిస్తూ ఒక విశ్లేషణ చేసింది. దానిలో ఉన్న కొన్ని వివరాల సారం ఇలా ఉంది. 1980లో చైనా తలసరి జిడిపి 307 డాలర్లు కాగా దాదాపు దానికి రెండు రెట్లు ఎక్కువగా 582 డాలర్లు భారత్‌లో ఉంది. 2024లో అది తారుమారై (పిపిపి పద్ధతిలో) 25,01510,123 డాలర్లుగా ఉంది. ఐఎంఎఫ్ సమాచారం మేరకు ప్రస్తుత ధరల ప్రకారం ఈ ఏడాది చైనా జిడిపి విలువ 18.53 లక్షల కోట్ల డాలర్లు. 1980లో 30300 కోట్ల డాలర్లుగా ఉన్నది. ఈ కాలంలో 61 రెట్లు పెరిగింది. భారత్ 18600 కోట్ల డాలర్ల నుంచి 21 రెట్లు మాత్రమే పెరిగి 3.93 లక్షల కోట్ల డాలర్లకు చేరింది. మోడీ ఏలుబడి పదేళ్లలో 2.04 లక్షల కోట్ల నుంచి 3.93 లక్షల కోట్ల డాలర్లకు పెరగ్గా చైనాలో 10.5 నుంచి 18.53 లక్షల కోట్ల డాలర్లకు పెరిగింది. ప్రస్తుతం చైనా రుణభారం జిడిపిలో 88.6 శాతం కాగా భారత్‌ది 82.5 శాతం. 1995లో చైనా రుణం 21.6 శాతం కాగా భారత్‌ది 71 శాతం. యుపిఎ పాలనా కాలంలో రుణం 84.9 నుంచి 67.1 శాతానికి తగ్గితే మోడీ ఏలుబడిలో అది 82.5 శాతానికి పెరిగింది. ప్రపంచ ఎగుమతుల్లో చైనా వాటా 2023లో మూడున్నర లక్షల కోట్ల డాలర్లు లేదా 14 శాతం ఉంది.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

## "కిలాడి లేడి" వార్త వ్రాసినందుకు
# మహిళ జర్నలిస్టుపై అక్రమ కేసు
### జిల్లా యస్పిని ఆశ్రయించిన భాధితులు, జర్నలిస్టు వార్తలను రాస్తే కేసులు పేడతారా?



ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని పీలేరు, మదనపల్లి ప్రాంతాల్లో ఏ పార్టి అధికారంలో వుంటే ఆ పార్టీ అనుచరులు తమ వాళ్లే అని, బాధితులకు అధికారపరంగా అన్ని సమస్యలకు పరిష్కారం చేస్తానని మోసగిస్తూ లక్షల రూపాయలు స్వాహా చేసిన ఒ మహిళపై వార్త వ్రాసినందుకు ఏలాంటి విచారణ చేయకుండా అధికార పార్టీ నాయకుల ప్రోద్భలంతో సదరు జర్నలిస్టుపై ముదివీడు పోలీస్ స్టేషన్ లో అక్రమ కేసు నమోదు చేసి దర్యాప్తు చేశారని ఒ మహిళ చేతిలో తాము మొసపోయామని దీంతో జర్నలిస్టు ను అశ్రయించామని పలు భాధితులు అన్నమయ్య జిల్లా యస్పి కార్యాలయాన్ని అశ్రయించారు. ఈ కేసులో జర్నలిస్టులతో ఈ సంఘటన ఏమాత్రం సంబందంలేని స్థానిక ఎమ్మెల్యే ముఖ్య అనుచరులపై సైతం ఈ కేసులో ఇరికించారని యస్పీ కార్యాలయాన్ని ఆశ్రయించిన భాధితులు పేర్కొన్నారు. భాధితుల కథనం మేరకు అన్ని ఆధారాలతో వార్తలు రాస్తే ఏమాత్రం విచారించకుండా కేసు నమోదు చేయడం జర్నలిస్టు వృత్తికి పరాకాష్ట గా మారిందని, జర్నలిస్టుల హక్కుల హరించే విధంగా వార్తలు రాస్తే కేసులు పెట్టడం దుర్మార్గమని హుమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సంస్థ నిర్వాహకులు తెలిపారు.

## అక్రమంగా పుట్ బాల్ అసోసియేషన్ ను
# ఆక్రమించుకున్న వైసిపి పెద్దలు



**అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొసరాజు గోపాల కృష్ణ**
**నిజ ఓటర్ల జాబితాతో తాజాగా ఎన్నికలు నిర్వహించాలని వినతి**
**రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు జోక్యంతోనే కోటగిరి శ్రీధర్ అక్రమాల తెర**
**వైసిపి నేతల కబంధ హస్తాల నుండి ఎపి పుట్ బాల్ అసోసియేషన్ కు విముక్తి కలిగించాలి**

**విజయవాడ, విశ్వంవాయిస్ న్యూస్** తమ స్వార్ధం కోసం క్రీడా సంఘాలను అక్ర మించుకున్న నాటి వైసిపి ప్రభుత్వ పెద్దల ఆగడాలకు ఇకనైనా అడ్డుకట్ట వేయాలని ఆంధ్రప్రదేశ్ పుట్ బాల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొసరాజు గోపాల కృష్ణ కోరారు. విజయవాడలో పత్రికా విలేకర్లతో మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ పుట్ బాల్ అసోసియేషన్ కు నిజ ఓటర్ల జాబితాతో తాజాగా ఎన్నికలు నిర్వ హించాలని విన్నవించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయిడు ఈ విషయంలో జోక్యం చేసుకుని నిజ నిర్ధారణ జరపాలని, వ్యవస్థలను పక్కదారి పట్టించి పుట్ బాల్ అసోసియేషన్ అధ్యక్షునిగా చెలామణి అవుతున్నమాజీ ఎంపి కోటగిరి శ్రీధర్ అక్రమాలపై విచారణ కమిటీ వేయాలని కొసరాజు డిమాండ్ చేసారు. మాజీ ఎంపీ కోటగిరి శ్రీధర్, డేనియల్ ప్రదీప్ లు శాప్, ఆంధ్రప్రదేశ్ ఫుట్‌బాల్ అసోసియేషన్ ప్రాథమిక సభ్యత్వం లేకుండానే వివిధ జిల్లాల్లో దొంగ సొసైటీ రిజిస్ట్రేషన్‌లను నమోదు చేసారన్నారు. తిరుపతిలోని ఒక హొటల్‌లో అక్రమంగా సమావేశాలు ఏర్పాటు చేసి, ఎంపీ పదవిని దుర్వినియోగం చేశారని మాజీ ఎంపీ మిథున్ రెడ్డి సహాకారంతో జరిగిందన్నారు. కేవలం అధికార మదంతో వ్యవస్థాపక సభ్యులను బెదిరించి, జరుగుతున్న అక్రమాలపై నాడు పెదవి విప్పే ధైర్యం కూడా లేకుండా చేసారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ పుట్ బాల్ అసోసియేషన్ లో జరిగిన పరిణామాలు రాష్ట్ర, భారతీయ క్రీడల చరిత్రలో అత్యుత్తమ–కేస్ స్టడీగా నిలుస్తాయనటంలో ఎటువంటి సందేహం లేదని ఈ సందర్భంగా కొసరాజు స్పష్టం చేసారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సంయిక్త కార్యదర్శి రాయిడు నాగేశ్వరావు, కార్యవర్గ సభ్యులు నెల్లూరు దీపక్ రాజ్, దత్తారావు, ఎన్ టి ఆర్, కృష్ణా జిల్లాల అధ్యక్షులు మోటూరి సుబ్బరాజు, అనందలాల్, వివిఎస్ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

# రుయా ఆస్పత్రిలో మరింత మెరుగైన వైద్య సదుపాయాల కల్పనకు చర్యలు
### ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి టి కృష్ణ బాబు





**తిరుపతి, విశ్వంవాయిస్ న్యూస్** రుయా ఆస్పత్రిలో మరింత మెరుగైన వైద్య సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటామని, వైద్యులు ఆస్పత్రికి వచ్చే పేద రోగులకు మెరుగైన వైద్య సేవలు బాధ్యతగా అందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి టి. కృష్ణ బాబు పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం స్థానిక రుయా ఆస్పత్రి నందు వైద్య ఆరోగ్యశాఖ స్పెషల్ సిఎస్ గారు ఆకస్మిక తనిఖీ నిర్వహించగా వీరి వెంట జిల్లా కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్ సంబంధిత అధికారులు ఉన్నారు. ముందుగా స్పెషల్ సిఎస్ గారిని పలువురు పారిశుద్ధ్య కార్మికులు కలిసి వారికి సక్రమంగా ఏజెన్సీ నుండి వేతనాల రావడంలేదని తెలుపగా సత్వర చర్యలకు ఆదేశించారు. ముందుగా అత్యవసర కేసుల రిజిస్ట్రేషన్ విభాగాన్ని, ఎక్స్ రే యూనిట్ ను పరిశీలించి రోజువారీగా ఎంతమంది చికిత్సకు వస్తున్నారని ఆరా తీశారు. అనంతరం ఎమర్జెన్సీ వార్డును తనిఖీ చేసి అందుతున్న సేవలను చికిత్స పొందుతున్న రోగులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అధికారులు వివరిస్తూ క్యాజువాలిటీ వార్డు భవనం సరిపోవడం లేదని తెలిపారు. ఆపరేషన్ థియేటర్ నందు జరుగుతున్న సర్జరీల వివరాలను, ఆస్పత్రి సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు. సర్జికల్ ఇంప్లాంట్స్, అత్యవసర మందులు ఉన్నాయా లేదా అని సర్జికల్ మెటీరియల్ తగినంత ఉందా అని ఆరా తీసి అవసరం మేరకు చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్ కు సూచించారు. అనంతరం ఓపి విభాగాన్ని ఈ – ఔషధి తదితర విభాగాలను తనిఖీ చేశారు. ఏ రోజుకు ఆ రోజే ల్యాబ్ రిపోర్టులను అందించేలా ఉండాలని అధికారులను ఆదేశించారు ఈ సందర్భంగా స్పెషల్ సీఎస్ మీడియాతో మాట్లాడుతూ రుయా ఆస్పత్రి జిల్లాలోని పలు ప్రజలకు ఎంతో ముఖ్యమైనటువంటి ఆస్పత్రి అని, ఆస్పత్రిలో సదుపాయాలను ఏ విధంగా మెరుగుపరచాలి అనే అంశంపై సూపరింటెండెంట్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ తదితరులతో గత రెండు మూడు నెలలుగా దీనిపై దృష్టి సారించి మెరుగైన సేవలు అందించడానికి రూపకల్పన చేసున్నామని, అందులో భాగంగా ప్రస్తుతం ఏవిధంగా రుయా ఆస్పత్రిలో వైద్య సేవలు అందుతున్నాయని విష యంపై జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులతో కలిసి సెక్యూరిటీ అంశం, మందుల స్టాక్, సీసీ కెమెరాల ఏర్పాటు, సర్జికల్ పరికరాలు, సిబ్బంది ఏర్పాటు తదితరాల పరిశీలన చేస్తున్నామని, ఏమైనా లోపాలు ఉంటే సరి చేసుకునేలా ఆదేశాలు ఇస్తున్నామని తెలిపారు. 90 కోట్ల రూపాయల వరకు నిధులు మంజూరు చేయడం జరిగిందని, పీజీ సీట్లు పెంచుతున్న నేపథ్యంలో సదుపాయాల కల్పన ఏర్పాటు కొరకు సివిల్ కన్స్ట్రక్షన్ కొరకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పూర్తి అయిన వెంటనే మరింత మెరుగైన సేవలు అందించడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ఉదయం ఓ.పి, మధ్యాహ్నం 2 నుండి 4 గం.ల వరకు ఓ.పి లక్ష్యంతో సాయంత్రం కూడా ఓ.పి ప్రారంభించడం జరిగిందనీ, రోగులు మళ్ళీ రెండో రోజు రాకుండా అదే రోజు చికిత్స తీసుకునేలా చర్యలు తీసుకుంటున్నామని, సంబంధిత ఫ్యాకల్టీ, సర్జికల్ సిబ్బంది తప్పకుండా ఆ సమయాల్లో అందుబాటులో ఉండే విధంగా పర్యవేక్షణ చేయడం జరుగుతోందని తెలిపారు. పేదలకు మెరుగైన వైద్య సేవలందించడానికి ఈ రోజు తనిఖీలు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లా హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశంలో కలెక్టర్ అధ్యక్షతన కూడా రుయా ఆస్పత్రి పలు అభివృద్ధి కొరకు సూచనలు నిర్ణయాలు తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రుయా ఆస్పత్రి సూపరింటెండెంట్ రవి ప్రభు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శ్రీహరి, ఎస్వీ మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ చంద్రశేఖరన్, ప్రసూతి ఆస్పత్రి సూపరింటెండెంట్ పార్థసారథి తదితర వైద్య అధికారులు పాల్గొన్నారు.

# చెయ్యని నేరానికి పెద్ద శిక్ష



**కర్నూల్, విశ్వంవాయిస్ న్యూస్** కర్నూల్ లో ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందు తున్నటువంటి మైనర్ బాలిక రాజేశ్వరి వయసు 13 సంవత్సరాలు గత కొన్ని రోజుల క్రితం అక్రమంగా దొంగతనం కేసు మోపడం వల్ల పోలీసులు పోలీస్ స్టేషన్ కు పిలిపించడంతో భయోందోళన కు గురై ఆత్మహత్యాయత్నం చేయగా గత కొన్ని రోజుల నుంచి చికిత్స పొందుతూ ఈరోజు కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో మరణించడం జరిగింది. చేయని నేరానికి రెండు నెలల క్రితం బంగారు పోయిందని చెప్పి మళ్లీ దొరికిందని చెప్పి ఇంటికి పంపించి పది రోజుల క్రితం మళ్లీ దొంగతనం జరిగింది అని చెప్పి అక్రమంగా కేసు మోపిన బండ్ల రాజశేఖర్ రెడ్డి పై వెంటనే చర్యలు తీసుకొని హత్య కేసు నమోదు చేయాలని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు. అధికారము, డబ్బు అండదండలతో చట్టంకు తప్పించుకుని తిరుగుతున్న ఇట్లాంటి వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## పదహారేళ్ళ ఇంటర్ బాలికకు
# ఆరు నెలల గర్భం



**పోక్సో కేసు నమోదు**

**అన్నమయ్య జిల్లా, విశ్వంవాయిస్ న్యూస్** పదహారేళ్ల ఇంటర్ బాలిక 6 నెలల గర్భం దాల్చడం వెలుగులోకి రావడంతో పోలీసులు పోక్సో కేసు నమోదుచేశారు. పోలీసుల కథనం.. కురబలకోటకు చెందిన16రేళ్ల బాలిక మదనపల్లె ప్రభుత్వ బాలికల కళాశాలలో1స్ట్ ఇంటర్ చదువుతోంది. పక్కింటికి వచ్చే అన్నమయ్య జిల్లా, లక్కిరెడ్డిపల్లికి చెందిన సయ్యద్ బాషా కొడుకు ఖాదర్ భాషా(24)తో ప్రేమలోపడి గర్భందాల్చింది. గురువారం ఉదయం బాలిక తల్లిపసిగట్టి ముదివేడులో ఫిర్యాదుచేయగా పోక్సో కేసు అయింది.

## అనంతపురంలో
# లాయర్ మృతిపై అనుమానం!?



**అనంతపురం, విశ్వంవాయిస్ న్యూస్** 27 ఏళ్ల జూనియర్ లాయర్ రుక్సానా మరణం, మొదట ఆత్మహత్యగా నివేదించబడింది, దృశ్య సాక్ష్యం మరియు తదుపరి దర్యాప్తు ఆధారంగా ఫౌల్ ప్లే అనుమానాలు లేవనెత్తింది. ఈరోజు అనంతపురం కోర్టు రోడ్డులోని తన నివాసంలో రుక్సానా సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకుని కనిపించింది. సత్యసాయి జిల్లా రాంపురం గ్రామానికి చెందిన రుక్సానా స్థానిక కోర్టులో న్యాయవాద వృత్తి చేసేందుకు రెండేళ్ల క్రితం అనంతపురం వెళ్లింది. ఆమె శ్రద్ధగల మరియు అంకితమైన వృత్తినిపుణురాలిగా న్యాయ సంఘంలో ప్రసిద్ధి చెందింది. అయితే, నేరస్థలం మరియు ఇంటి నుండి ప్రారంభ విజువల్స్ యొక్క వివరణాత్మక తనిఖీ తర్వాత, పరిశోధకులు ఇప్పుడు హత్య యొక్క అవకాశాన్ని పరిశీలిస్తున్నారు. విజువల్స్‌లో గమనించిన కీలక సంకేతాలు, మృతదేహం మరియు ఇతర ఆధారాలతో సహా అనంతపురం టూ టౌన్ పోలీసులు ఫౌల్ ప్లే అనుమానిస్తున్నారు. అధికారులు ఇప్పుడు కేసును సంభావ్య హత్యగా పరిగణిస్తున్నారు మరియు సన్నిహితులు, కుటుంబ సభ్యులు మరియు పొరుగువారిని ప్రశ్నించే ప్రక్రియలో ఉన్నారు. విచారణకు సహకరించేందుకు ఫోరెన్సిక్ బృందాలను రప్పించారు. ఈ ఘటనపై న్యాయవాద సంఘం ఆందోళన వ్యక్తం చేసి, త్వరితగతిన, సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తోంది. దర్యాప్తు ముదిరిన తర్వాత మరిన్ని వివరాలు వెల్లడిస్తామని పోలీసులు భావిస్తున్నారు. ఫోరెన్సిక్ విశ్లేషణ, వివరణాత్మక విచారణ ఇంకా కొనసాగుతోంది మరియు అధికారిక నివేదికలు విడుదలయ్యే వరకు నిర్ధారణలు తీసుకోకుండా ఉండాలని పోలీసులు ప్రజలను కోరారు.

# బిగ్‌బాస్ గంగవ్వపై కేసు నమోదు




బిగ్‌బాస్ అభ్యర్థి, మైవిలేజ్ షో ద్వారా గుర్తింపు పొందిన గంగవ్వ చిక్కుల్లో పడ్డారు. యూట్యూబ్ ఛానల్ కోసం తీసిన చిలక జోస్యం వీడియో గంగవ్వ కు సమస్య తెచ్చిపెట్టింది. యూట్యూబ్ ప్రయోజనాల కోసం చిలుకను హింసించి వన్యప్రాణుల రక్షణ చట్టాన్ని ఉల్లం ఘించారని వచ్చిన ఫిర్యాదు మేరకు వైల్డ్ లైఫ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు ఎఫ్ఆర్ఓ పద్మారావు తెలిపారు. గంగవ్వతో పాటు యూట్యూబర్ రాజుపై ఈ కేసు రిజిస్టర్ అయినట్లు అధికారులు తెలిపారు. 2022 సంవత్సరం మే నెలలో తీసిన ఈ వీడియోపై జంతు సంరక్షణ కార్యకర్త ఆదులాపురం గౌతమ్ అటవీ శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ కేసులో యూట్యూబర్ రాజు 25 వేల రూపాయలు ఫైన్ చెల్లించినట్లుగా తెలుస్తుంది.

# ఒడిశాలో తీరం దాటనున్న 'దానా'



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా ఐఎండి సూచనల ప్రకారం వాయువ్య బంగాళాఖాతంలోని తీవ్రతుపాన్ 'దానా' పారాదీప్ (ఒడిశా)కి 180కిమీ., ధమ్రా(ఒడిశా)కు 210 కిమీ., సాగర్ ద్వీపానికి (పశ్చిమ బెంగాల్) 270 కిమీ దూరంలో కేంద్రీకృతమైందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పి సిసోడియా న 6 గంటల్లో గంటకు 12 కి.మీ వేగంతో కదులుతుందన్నారు. ఇది ఉత్తర–వాయువ్య దిశగా కదులుతూ గురువారం (అక్టోబర్24) అర్ధరాత్రి నుంచి శుక్రవారం (అక్టోబర్25) ఉదయంలోపు పూరీ–సాగర్ ద్వీపం మధ్య భిటర్కానికా మరియు ధమ్రా (ఒడిశా) సమీపంలో తీరం దాటే అవకాశం ఉందన్నారు. సముద్రం అలజడిగా ఉంటుందని, మత్స్యకారులు వేటకు వెళ్లరాదని సిసోడియా సూచించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## విజయవాడ వరద బాధితులకు సాయంపై
# ముఖ్యమంత్రి చంద్రబాబు రివ్యూ



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్** సెప్టెంబర్ నెలలో వచ్చిన భారీ వర్షాలు, వరదల కారణంగా నష్టపోయిన ప్రజలకు అందించిన సాయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమీక్ష చేశారు. వరదలు తగ్గిన 15 రోజుల్లో 4,19,528 మందికి ప్రభుత్వం పరిహారం అందించింది. ఇప్పటి వరకు మొత్తం రూ.618 కోట్ల పరిహారం నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి జమచేశామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ముందుగా రూ.602 కోట్లు బదిలీ చేశామని...తరువాత వచ్చిన దరఖాస్తులను పరిశీలించి దాదాపు 9 వేల మందికి మరో రూ.16 కోట్లు చెల్లించామని అధికారులు తెలిపారు. తరువాత కూడా చాలా మంది పరిహారం కోసం దరఖాస్తు చేసుకున్నారని..వాటిని కూడా పరిగణలోకి తీసుకున్నామని అధికారులు తెలిపారు. మళ్లీ కొత్తగా 2,954 దరఖాస్తులు రాగా....పరిశీలనలో 1,646 దరఖాస్తులు అర్హత కలిగినవిగా గుర్తించామని.....మిగిలిన వాటిలో 1052 దరఖాస్తులు అర్హత లేనివిగా తేల్చామని చెప్పారు. అర్హత కలిగిన 1,646 మందిలో 850 మందికి గురువారం(నేడు) బ్యాంక్ అకౌంట్లలో పరిహారం జమచేశామని చెప్పారు. మిగిలిన 796 మందికి రేపు వారి అకౌంట్లలో పరిహారం జమచేస్తామని అధికారులు సిఎంకు తెలిపారు. అకౌంట్ల వివరాల్లో తప్పులు, ఇతర సాంకేతిక సమస్యలు పరిష్కరించి ప్రతి ఒక్కరికీ సాయం అందేలా చూడాలని అధికారులను సిఎం ఆదేశించారు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

శుక్రవారం/ అక్టోబర్/25/2024

04

www.viswamvoice.com


## మహిళా సమస్యలు ఫిర్యాదుకు

# "షి" కంప్లైంట్ బాక్సులు ఏర్పాటు చెయ్యాలి

**వెంటనే 12వ పిఆర్సిని అమలు చేసి ఇంటీరియం రిలీఫ్ ప్రకటించాలి**

**మహిళా ఉద్యోగులకు 180 రోజులు మెటర్నటీ లివ్స్‌ను ఆన్ డ్యూటీగా పరిగణనించాలి**



**రామచంద్రపురం, విశ్వంవాయిస్ న్యూస్ :** రామచంద్రపురం రెవిన్యూ డివిజనల్ అధికారి కార్యాలయంలో ఏపీ జేఏసీ అమరావతి మహిళా విభాగం, రామచంద్రపురం, కొత్తపేట జేఏసీ మహిళా విభాగం రెండు డివిజన్లో ఏర్పాటు చేసుకోవడం జరిగింది.దానిలో భాగంగా రామచంద్రపురం డివిజన్ కు సంబంధించి మహిళా జేఏసీ డివిజన్ చైర్ పర్సన్ లోడ.ఝాన్సీ లక్ష్మీ కుమారి, అసోసియేట్ చైర్మన్ డి.చైతన్య కుమారి,కో చైర్మన్ కే. విజయరేఖ,ఎం. బిందు,జనరల్ సెక్రెటరిగా జి ఎల్ కుమారి,సెక్రటరీస్ లక్ష్మీలత, హరిచందన, ట్రెజరర్, పి.పార్వతిలను ఎంపిక చేయడం జరిగింది. తదుపరి కొత్తపేట డివిజన్ చైర్ పర్సన్‌గా పి నాగలక్ష్మి పద్మ,అసోసియేట్ చైర్మన్, ఎస్ గణికమ్మ,కో చైర్మన్గా డి మీనా,వి జగదీశ్వరి, జనరల్ సెక్రెటరీగా పివిఎల్ కుమారి ,సెక్రటరీస్ భారతి వెంకట లలితా దేవి,జి అసం బేబీ,ట్రెజరర్ కే లావణ్య లను ఎంపిక చేయడం జరిగింది. ఈ సమావేశమునకు ఏపీజేఏసీ అమరావతి రాష్ట్ర మహిళా విభాగం చైర్ పర్సన్ పి.లక్ష్మి, సెక్రటరీ సునీత, ముఖ్య అతిథులగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఏపీ జెఎసి మరియు ఏపీ ఆర్ ఎస్ సి జిల్లా చైర్మన్ డి.శ్రీనివాస్, ఏపీ జెఎసి మహిళా జిల్లా చైర్పర్సన్ సీ.హెచ్ నాగ లక్ష్మమ్మ, జనరల్ సెక్రెటరీ లహరి అదే విధంగా ఏపీ ఆర్ ఎస్ ఏ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ, రామచంద్రపురం డివిజన్ ప్రెసిడెంట్ జి.శ్రీనివాస్ అదేవిధంగా జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఎస్.ఎన్.వి ఎస్.భాస్కర్ డివిజన్ వైస్ ప్రెసిడెంట్ పీఎస్ఆర్ ప్రసాద్ వారి కార్యవర్గ సభ్యులు ఇతర డిపార్ట్మెంట్ల మహిళా విభాగం సభ్యులు హాజరైనరు. రాష్ట్ర జేఏసీ మహిళా చైర్మన్ శ్రీమతి పి లక్ష్మి మాట్లా డుతూ మహిళలు ప్రతి విభాగంలోను పురుషులుతో సమానంగా పనిచేస్తు న్నారని, అయినా కొన్ని చోట్ల వివక్షతను వేధింపులను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. వెంటనే 12 వ పిఆర్సి ని అమలు చేయాలనీ ఈలోపల ఇంటీరియం రిలీఫ్ ప్రకటించాలి అని అన్నారు. ప్రభుత్వంలో ఖాళీలు ఎక్కువగా ఉన్న కారణంగా కాంటాక్ట్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలనీ అన్నారు. కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిన మేరకు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వములోకి తీసుకోవాలని,ఈలోపల ప్రభుత్వ సంక్షేమ పథకాలు అన్నీ వారికి అందేలా అమలు చేయాలనీ డిమాండ్ చేసారు. మనఅమరావతి జేఏసీ చైర్మన్ బొప్పరాజు,మహిళ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరకు మహిళా ఉద్యోగుల విభాగం ను ప్రతి జిల్లా నందు ఏర్పాటు చేసి, డివిజన్ స్థాయిలో కూడా బలో పేతానికి కృషి చేస్తున్నారని తెలిపారు. మహిళలకు ఏ సమస్యలు వచ్చిన వెంటనే డివిజన్, జిల్లా కమిటీ దృష్టికి తేవాలని అన్నారు.కలెక్టర్ ఆఫీస్‌లో మహిళా సమస్యలు సంబందించి 'షీ' బాక్సులు ఏర్పాటు చేయాలని తెలిపారు. జేఏసీ



చైర్మన్ డి.శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సమావేశంలో మహిళా ఉద్యోగుల సమస్యలు నోట్ చేశామని, సమస్యలు పై డిపార్టుమెంటు హెడ్‌లకు, కలెక్టర్ త్వరలో జిల్లా కమిటీ మెమోరాండం ఇస్తుందని అన్నారు. మహిళా ఉదోగులకు 180 రోజులు మేటర్నటి లీవ్స్ ను ఆన్ డ్యూటీగా పరిగణి స్తూ జిఓ ని అమరావతి జేఏసీ బొప్పరాజు నాయకత్వంలో సాధించామని, మహిళా కమిటీలను కూడా మహిళ జేఏసీ రాష్ట్ర చైర్పర్సన్ శ్రీమతి పి.లక్ష్మి,సెక్రటరీ సమక్షంలో బలోపేతం అవుతోందని, మహిళా ఉద్యోగినుల సమస్యలు అన్నీ పరిష్కారం అవుతాయని తెలిపారు. జిల్లా చైర్ పర్సన్ శ్రీమతి సిహెచ్ నాగ లక్ష్మమ్మ, జనరల్ సెక్రటరీ లహరి కొత్తగా ఎన్నిక అయిన డివిజన్ కమిటీ లకు అభినందనలు తెలిపారు. తమ సహకారం పూర్తిగా అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొ చైర్మన్ శారద, అనురాధ,సెక్రటరీ లు సుజాత, పద్మావతి,ప్రియాంక,శైలజ పాల్గొని ప్రసంగించారు. ఏఐటీయూసీ నాయకులు నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ 92 రోజులు జేఏసీ చేసిన ఉద్యమంలో ఏఐటీయూసీ ముఖ్యపాత్ర పోషించి మద్దతు ఇచ్చామని, భవిష్యత్‌లో కూడా ఉద్యోగుల ఉద్యమలకు సంపూర్ణ మద్దతు ఇస్తామని తెలిపారు. ఈ సమావేశంలో అన్నీ డిపార్టుమెంట్లు మహిళా ఉదోగినులు పాల్గొన్నారు.

## ప్రియురాలికి ప్రియుడు గిఫ్ట్

# పురుగుల మందు

**పెళ్లిచేసుకోమన్న ప్రియురాలు.. పాపం చివరికి!... ఫోన్ పే ద్వారా పురుగుల మందు కొనిచ్చిన ప్రియుడు**








**కాకినాడ, విశ్వంవాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లాలో దారుణ ఘటన చోటుచేసుకుంది. ప్రేమించిన యువకుడు పెళ్లి చేసుకోవడానికి నిరాకరించడమే కాకుండా.. మరో యువతితో నిశ్చితార్థం చేసుకోవడంతో మనస్తాపం చెందిన ఓ యువతి పురుగుల మందు ఆత్మహత్య చేసుకుంది. అయితే, ఆమెను పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోమని ప్రియుడు సలహా ఇవ్వడమే కాకుండా.. ఆ పురుగుల మందుకు ఫోన్‌పే ద్వారా అతడు పేమెంట్ చేయడం గమనార్హం. ఈ ఘటన కాకినాడ జిల్లా సర్పవరం పోలీస్ స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అతనే సర్వస్వం అనుకుంది. అతనితోనే జీవితమని భావించింది. ఒకటీ, రెండు కాదు నాలుగేళ్లు ఇద్దరి మధ్య ప్రేమ నడిచింది. పార్కులు, సెల్ ఫోన్ ముచ్చట్లు ఇలా ఏడేళ్ల పాటు వీరి ప్రేమ వ్యవహారం కొనసాగింది. ఇక అతనితోనే దాంపత్య జీవితం గడపాలని నిర్ణయించుకున్న ఆ అమ్మాయి.. పెళ్లి చేసుకోవాలని ఆ యువకుడిని కోరింది. దీంతో అప్పటి వరకూ తన అవసరాల కోసం ఆమెను వాడుకున్న అతను.. తన నిజస్వరూపాన్ని బయటపెట్టుకున్నాడు. పెళ్లి చేసుకోవడానికి నిరాకరించాడు. అంతటితో ఆగకుండా మరో యువతితో పెళ్లికి సిద్ధమయ్యాడు. ఇది తెలిసీ ఆ యువతి ప్రశ్నిస్తే.. వదిలించుకునే ప్రయత్నం చేశాడు. నువ్వు లేకపోతే బతకలేనంటే.. చావమంటూ ప్రేరేపించాడు. అక్కడితో ఆగకుండా పురుగుల మందు కొనుక్కుని చనిపోవాలని.. ఫోన్ పే ద్వారా డబ్బులు చెల్లించాడూ ఆ కిరాతకుడు. అన్నేళ్ల ప్రేమ బంధాన్ని వీడలేక.. మనసు పడినవాడిని మరువలేక.. పాపం ఆ అమాయకురాలు.. పురుగుల మందు తాగి తనువు చాలించింది. ఈ ఘటన కాకినాడ జిల్లాలో సర్పవరం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. గొడారిగుంటకు చెందిన 22 ఏళ్ల యువతి.. ఇసుకపల్లికి చెందిన ఉమామహేశ్వరరావు అనే వ్యక్తి ప్రేమించుకున్నారు. నాలుగేళ్ల పాటు వీరి ప్రేమ వ్యవహారం నడిచింది. అయితే ఇటీవల ఆ యువతి.. తనను పెళ్లిచేసుకోవాలని ఉమామహేశ్వరరావును అడిగింది. దీనికి అతను నిరాకరించాడు. అప్పటి నుంచి కనిపించడం మానేశాడు. దీంతో తనను పెళ్లి చేసుకోవాలని లేదంటే ఆత్మహత్య చేసుకుంటాననంటూ ఆ అమ్మాయి బెదిరించింది. అయినప్పటికీ అతను భయపడలేదు. పైగా పురుగుల మందు ఫలానా చోట దొరుకుతుందనే సలహా కూడా ఇచ్చాడు. ఆ తర్వాత పురుగులమందు కొనుక్కునేందుకు ఫోన్ పే ద్వారా డబ్బులు కూడా చెల్లించాడు. దీంతో.. సెప్టెంబర్ నెల 29న యువతి పురుగుల మందు కొనుక్కుంది. అయితే ఉమామహేశ్వరరావు ఇటీవలే మరో అమ్మాయితో నిశ్చితార్థం చేసుకున్నాడు. ఈ విషయం తెలిసి అక్టోబర్ 14వ తేదీన ప్రియురాలు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. కుటుంబ సభ్యులు ఆమెను కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చగా.. చికిత్స పొందుతూ ఈనెల 15న మృతిచెందింది. యువతి తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు సర్పవరం పోలీసులు కేసు నమోదుచేసి విచారణ చేపట్టారు. అయితే పెళ్లికి నిరాకరించాడనే కారణంతో యువతి ఆత్మహత్య చేసుకుందని పోలీసులు తొలుత భావించారు. కానీ దర్యాప్తులో ఆసక్తికర విషయాలు బయటపడ్డాయి. పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకోమని ప్రియురాలికి సలహా ఇచ్చింది ఉమామహేశ్వరరావేనని గుర్తించారు. యువతి ఫెర్టిలైజర్ షాపుకు వెళ్లి పురుగుల మందు కొన్నాక.. అక్కడున్న యూపీఐ కోడ్‌ను ఉమామహేశ్వరరావుకు పంపిందని.. అతడు ఫోన్‌పే ద్వారా 270 రూపాయలు చెల్లించాడని పోలీసులు తెలిపారు.

## కోరుకొండ నరసన్న డార్మెంటరీకి


# గ్రహణం వీడేదెప్పుడో?

**పాలకుల నిర్లక్ష్యమే- భక్తులకు శాపమా**





**కోరుకొండ, విశ్వంవాయిస్ న్యూస్ :** కోరుకొండ స్వయంభు శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దర్శనార్థం విచ్చేసే భక్తుల సౌకర్యార్థం గత తెలుగుదేశంపార్టీ రాజానగరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్ హయాంలో సుమారు 35 లక్షల వ్యయంతో డార్మెంటరీకి శంకుస్థాపన చేశారు. డార్మెంటరీ సర్వహంగులు రూపు దిద్దుకొని ప్రారంభోత్సవ సమయం ఆసన్నం కావడానికి ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ప్రారంభోత్సవం వాయిదా పడింది. ఈ లోగా శ్రీకృష్ణ చైతన్య సంఘం పేరిట ఒక వ్యక్తి స్వామివారి కల్యాణోత్సవాల సమయంలో స్వామివారి కొండ మెట్ల వద్ద శ్రీకృష్ణుని విగ్రహం పెట్టి కొన్ని కార్యక్రమాలు చేయడంతో ఆ విషయం అన్నవరం దేవస్థానం అధికారుల దృష్టికి వెళ్లడంతో అధికారుల విగ్రహాన్ని తీసి ఆలయంలో భద్రపరిచారు. దీంతో ఆగ్రహించిన ఆ వ్యక్తి 35 లక్షల రూపాయలతో నిర్మించిన నరసన్న డార్మెటరీకి మాత్రం పురావస్తుశాఖ అనుమతులు ఉన్నాయంటూ? కోర్టుమెట్లు ఎక్కాడు. దీంతో భక్తుల సౌకర్యార్థం నిర్మించిన నరసన్న డార్మెటరీ గత 6 సంవత్సరాలుగా ప్రారంభోత్సవానికి నోచుకోక పోవడంతో రాత్రి వేళల్లో ఆరుబయట అసంఘిక కార్యక్రమాలకు అడ్డాగా మారింది. కోరిన కోర్కెలు తీర్చే కోరుకొండ నరసన్న దర్శనార్థం సుదీర్ఘ ప్రాంతాల నుండి విచ్చేసె భక్తులు విశ్రమించడానికి కనీస సౌకర్యం కూడా కరువైంది. ఈ కేసు హైకోర్టులో ఉండడంతో ప్రభుత్వాలు మారుతున్న డార్మెంటరీ మాత్రం ప్రారంభోత్సవానికి నోచుకోవడం లేదు. ఒక వ్యక్తి ఆవేశంతో చేసిన పని గత ఆరు సంవత్సరాల నుండి నరసన్న భక్తుల పాలిట శాపంగా మారింది. ఒక వ్యక్తి ఆగ్రహంతో ఇన్నేళ్లుగా ఇంతమంది భక్తులకు సౌకర్యం లేకుండా చేస్తాడని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత పాలకుల హయాంలో డార్మెంటరీ ప్రారంభోత్సవానికి నామమాత్రంగానే చర్యలు చేపట్టారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఏది ఏమైనా ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అన్నవరం దేవస్థానం అధికారులు, నరసన్న భక్తులు త్వరితగతిన సమస్యకు పరిష్కార మార్గం చూపి డార్మెంటరీ భక్తులకు అందుబాటులో తీసుకురావాలని కోరుతున్నారు.



# ఎటపాక తహశీల్దార్ సుబ్బారావును సన్మానించిన పాస్టర్లు


**ఎటపాక, విశ్వంవాయిస్ న్యూస్ :** ఇటీవల మండల నూతన తహశీల్దారుగా కారం సుబ్బారావు తహశీల్దార్ కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు. ఈ క్రమంలో భద్రాచలం పట్టణానికి చెందిన (జి.ఎస్.ఈ.ఎల్.సి) గుడ్ షెఫర్డ్ ఇవాంజెలికల్ లూథరన్ చర్చ్ పాస్టర్లు సూదిపాక రమేష్, మాచర్ల ఆశీర్వాదం గురువారం నాడు తహశీల్దార్ సుబ్బారావును మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువా కప్పి సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ సుబ్బారావు మాట్లాడుతూ మండల ప్రజలకు ఎల్లప్పుడు అందు బాటులో ఉంటానన్నారు. అలాగే రెవెన్యూ సంబంధించిన సమస్యలు పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

## అక్రమ కలప రవాణాపై పట్టించుకోని

# అటవీ శాఖ యంత్రాంగం

**యధ్చేచ్చగా రాపాక, చిన్న కొండేపూడి గ్రామాల మీదుగా అటవీ కలప అక్రమ రవాణా ఇటుక బట్టీలకు పొగాకు బేరన్లకు తరలిపోతున్న కలపను అడ్డుకోవాలి**

**సీతానగరం, విశ్వంవాయిస్ న్యూస్:** దేవీపట్నం మండలం పరిసర అటవీ ప్రాంతము లోని అటవీ సంపదను తెగ నరికి ఇటుక బట్టీలకు, పొగాకు బేరన్ కు సీతానగరం మండ లానికి అక్రమంగా తరలిస్తున్నారు. నడిరోడ్లపై గ్రామాల గుండా తరలి వెళ్తున్నా అధికారులు పట్టించుకోవడంలేదు. దీంతో అక్రమార్కులు గత కొన్ని నెలలుగా మరింతగా చెలరేగిపోతు న్నారు. దేవీపట్నం మండల పలు గ్రామాల్లో విస్తారమైన అటవీ ప్రాంతముంది. కొన్ని గ్రామాలైతే అడవుల్లోకి చొచ్చుకెళ్లినట్లుగా ఉంటాయి. ఆయా సరిహద్దు గ్రామాలకు ఆనుకుని ఉన్న అడవుల నరికివేత యథేచ్ఛగా సాగుతోంది. ఎక్కడికక్కడ చెట్లను నరికి పలు మండలాల హద్దులు దాటిస్తున్నారు. అటవీ కలపను కాలం చెల్లిన వాహనాలతో చేరుస్తు న్నారు. అది వీలుకానప్పుడు స్థానికంగా నడు స్తున్న ఇటుక బట్టీలకు తరలించి సొమ్ము చేసు కుంటున్నారు. కలప స్మగ్లర్లు ముందుగా కలప విస్తారంగా దొరికే అటవీ ప్రాంతాలను గుర్తి స్తున్నారు. అడవుల్లో కొద్దిగా లోపలకున్న, జన సంచారం అంతగా ఉండని ప్రాంతాలనే ఎంచు కుంటున్నారు. అధికంగా డిమాండు ఉండే కలప లభిస్తే సాదారణ కలపతో పాటు వాటిని కూడా తరలిస్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. అటవీ ప్రాంతాల్లో అటవీ సంపద యథేచ్ఛగా నరికివేతకు గురవుతోందని ప్రకృతి ప్రేమికులు తెలియజేస్తు న్నారు. కొండ ప్రాంతాల్లో కొట్టిన కలపను అక్కడే



పేర్చి రవాణాకు సిద్ధం చేస్తున్నారు. అడవులనుంచి నరికి తెచ్చే కలపకు ముఖ్యంగా ఇటుక బట్టీల,పొగాకు బేరన్ వ్యాపారుల నుంచి డిమాండు అధికంగా ఉంటోంది. చింత,సిగర,నేరేడు,జువ్వి తదితర నిలిచి మండే చెట్ల కలపకు డిమాండు ఎక్కువగా ఉంది. అటవీ సంపద నరికివేతకు, దోపిడీకి కాకుండా చూడాల్సిన బాధ్యత అటవీ శాఖపై ఉంది. ఆ శాఖ అధికారులు ఏనాడూ ఈ బాధ్యతను నిర్వహించిన దాఖలాలు కనిపించవు. కేసులు నమోదు చేస్తున్నారో లేదో కానీ,వృక్షాల నరికివేత మాత్రం యథేచ్ఛగా సాగుతోంది. అడవులు దాటిన తర్వాత కలప అక్రమ రవాణా అడ్డుకోవడానికి మండల అధికారుల యంత్రాంగానికీ అధికారముంది. ఆ దిశగా వారూ తమ అధికారాన్ని విని యోగించిన ఉదాహరణలు ఇటీవల లేవు. ఇప్పటికైనా ఆయా శాఖల అధికారులు కలప అక్రమార్కులపట్ల కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.




# శంఖవరంలో "శ్రీకిరణ్" నేత్ర వైద్య శిబిరాలు

**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రమైన శంఖవరంలోని కస్తూరిబా గాంధీ విద్యాలయ, మండల ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాల (మెయిన్)లో కాకినాడ శ్రీ కిరణ్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో నేత్ర వైద్య పరీక్షలను గురువారం నిర్వహించారు. సిబిఎం ఫౌండేషన్ ప్రాయోజిత కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లాలోని ప్రభుత్వ విద్యా సంస్థల్లో శ్రీ కిరణ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఆప్తాల్మాలజీ ఈ నేత్ర వైద్య పరీక్షలను నిర్వహిస్తూ వస్తున్నది. ఈ వరుస క్రమంలో శంఖవరంలో కూడా నేడు ఈ ప్రత్యేక కంటి పరీక్షలను నిర్వహించారు. ఈ వైద్య శిబిరాల్లో కంటి సమస్యలు ఉన్న విద్యార్థినీ, విద్యార్థులు అందరికీ ప్రోగ్రాం మేనేజర్ దంగేటి నాగేశ్వర్రావు, మిగతా వైద్య సిబ్బంది ఉచితంగా నేత్ర వైద్య పరీక్షలను చేసారు. కస్తూరిబా గాంధీ విద్యాలయలోని మొత్తం 250 మంది విద్యార్థినిలకు వైద్య పరీక్షలను చేసారు. వారిలో 20 మందిని ఎంపిక చేసారు. 10 మందిని పిఠాపురంలోని శ్రీ కిరణ్ కంటి ఆస్పత్రికి, మరో 10 మందిని కాకినాడలోని శ్రీ కిరణ్ కంటి ఆస్పత్రికి వెళ్లి మెరుగైన వైద్యం చేయించు కోవాలని వైద్య బృందం సూచించింది. అలాగే మండల ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాల (మెయిన్) లోని మొత్తం 60 మంది విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా కంటి పరీక్షలను చేసారు. వీరిలో నుంచి ఇద్దరిని ఎంపిక చేసి, వీరిని కూడా శ్రీ కిరణ్ లోని మెరుగైన వైద్యానికి వెళ్ళాలని సూచించారు. సిఫారసు చేసిన విద్యార్థులు అందరికీ కాకినాడ, పిఠాపురంలోని శ్రీ కిరణ్ కంటి ఆస్పత్రుల్లో ఉచిత వైద్యం అందించడం తోబాటు, శస్త్ర చికిత్సలను కూడా ఉచితంగా చేసి, అవసరమైన అందరికీ కూడా కళ్ళజోళ్ళను ఉచితంగా అందిస్తామని ప్రోగ్రాం మేనేజర్ దంగేటి నాగేశ్వర్రావు "విశ్వం వాయిస్" కు చెప్పారు. ఈ కార్యక్రమంలో కస్తూరిబా గాంధీ విద్యాలయ ప్రిన్సిపాల్ బీరా బాలా మణికుమారి, ఏ.ఎన్.ఎం. కానేటి మేరీ సుజ్ఞాన రత్నం, మండల ప్రజా పరిషత్తు ఉన్నత పాఠశాల (మెయిన్) ప్రధాన ఉపాధ్యాయులు కుర్రే వేంకటేశ్వరరావు పాల్గొన్నారు.



## నిబంధనలకు విరుద్ధంగా (లిక్కర్) బెల్ట్ షాపు

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం రూరల్ మండలం బండారులంక గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడకు అనుకుని లిక్కర్ బెల్ట్ షాప్ ఏర్పాటు చేశారు. దీనిపై పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపద్యంలో పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రుల కమిటీ సమావేశం ఏర్పాటు చేసి పాఠశాల ప్రహరీ గోడను ఆనుకుని ఉన్న మద్యం బెల్ట్ షాప్ ను వెంటనే తొలగించాలని కోరుతూ పంచాయతీ వారికి లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలని తీర్మానించారు. దీనిపై పంచాయతీ, విద్యాశాఖ, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ, పోలీసు, ఫైర్, రెవిన్యూ శాఖల ఉన్నతాధికారులు స్పందించి వెంటనే బెల్ట్ షాపు ను తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.



## అక్షయ ఆర్థిక సేవలు

**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తపేట మండలం గంటి గ్రామానికి చెందిన కరు పోతు రమేష్ అను ఇతనికి రోడ్డు ప్రమాదం జరిగింది ఈయనకి ఒక కాలు పోలియో అదే కాలు విరిగిపోవడం జరిగింది అక్షయ సేవా సంస్థను సహాయం కోరగా సంస్థ నుంచి .10000. రూపాయలు సంస్థ సభ్యులు దండుప్రోలు విజయ్ 1000 రూపాయలు ప్రసన్న కుమారి 1000 రూపాయలు లంకె వెంకటేశ్వర్లు 500 రూపా యలు మిరియాల సుబ్బరాజు 500 రూపాయలు వీర్నాల లలిత 500 రూపాయలు మొత్తం 13,500 రూపాయలు అక్షయ సేవా సంస్థ సభ్యులు చేతుల మీదుగా ధవలేశ్వరం వెళ్లి కరుపోతు రమేష్‌కి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న సంస్థ సభ్యులందరికీ ధన్యవాదాలు.





## విద్యార్థులకు పోలీస్ హెచ్చరిక



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం పట్టణ పరిధిలో అన్ని కళాశాలల వద్ద మరియు పాఠశాలల వద్ద రామచంద్రపురం వృత్తల అధికారి వారి ఉత్తర్వులు మేరకు పటిష్ట నిఘా ఏర్పాటు చెయ్యడం జరిగింది.నిబంధనలకు విరుద్ధంగా ముగ్గురు నలుగురు యువకులు ఒకే వాహనంపై వేగంగా తిరగటం, ఈవ్ టీజింగ్ పాల్పడడం వంటి నేరాలకు పాల్పడుతున్న యువకులపై మ్యాప్టి పోలీసులు నిగావుంచి ఆ యువకులను వాహనాలను స్వాధీనం చేసుకున్నారు.గురువారం సర్కిల్ ఇన్స్పెక్టర్ కడియాల అశోక్ కుమార్ కే.గంగవరం ఎస్ఐ జానీ భాష,ద్రాక్షారామ ఎస్ఐ లక్ష్మణ్,రామచంద్రపురం ఏఎస్ఐ ఆచారి మరియు పోలీసు సిబ్బందితో ఆయా యువకులను పోలీస్ స్టేషన్ తీసుకువచ్చి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ ఆ యువకుల తల్లిదండ్రులు కూడా కౌన్సిలింగ్ ఇస్తామని, సరియైన పత్రాలు లేని వాహనాలపై చట్టపరమైన చర్యలు ఉంటాయని అన్నారు.వీరి కారణంగా పట్నంలో ట్రాఫిక్ జామ్ ఏర్పడి పలువురు ప్రమాదాల బారిన పడి గాయాలు పాలవుతున్నారని అన్నారు.కళాశాల సమయం ముగిసిన వెంటనే ఎవరి ఇళ్లకు వాళ్లు వెళ్లిపోవాలని అన్నారు.అలా కాని పక్షంలో కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

## బాలికలూ మీ ఫోన్‌తో ప్రమాదం.. జర జాగ్రత్త..

### - ఈవ్ టీజింగ్‌పై కఠిన చర్యలు తప్పవు - ద్రాక్షారామ ఎస్సై లక్ష్మణ్



**ద్రాక్షారామ, విశ్వం వాయిస్ న్యూస్ :** బాలికలు విద్యను సాధించడంలో ఏదైనా ఆటంకం ఎదురైతే సహించేది లేదని ద్రాక్షారామ ఎస్సై ఎం లక్ష్మణ్ హెచ్చరించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా గౌరవ ఎస్పీ ఆదేశాల మేరకు నేడు ద్రాక్షారామ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాలికలపై జరుగుతున్న అకృత్యాలను ఎలా ఎదుర్కోవాలో చర్చించేందుకు జరిగిన అవగాహన సదస్సులో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎస్సై బాలికలను ఉద్దేశించి మాట్లాడుతూ, మీకు ఏ సమస్య వచ్చినా 100 లేదా 112 నంబర్లకు కాల్ చేస్తే, మేము తక్షణమే స్పందించి ఆదుకొంటామని అన్నారు. హైస్కూల్ నుండి కాలేజ్ వరకు చదువుతున్న విద్యార్థినులపై ఎలాంటి వేధింపులు సహించమని, ద్రాక్షారామ పరిసర ప్రాంతాల్లో మా పోలీస్ బృందం ఎప్పుడూ మస్తీలో ఉంటుందని హెచ్చరించారు. ఎక్కడైనా ఎవరు ఇబ్బంది పెడితే, వారికి సరైన శిక్ష పడేంత వరకు కఠిన చర్యలు తీసుకుంటాం అని స్పష్టంగా చెప్పారు. బాలికల రక్షణకు కఠినమైన చట్టాలు ఉన్నాయని, వాటిని అమలు చేయడంలో పోలీసుల బాధ్యత ప్రధానమని ఎం.లక్ష్మణ్ అన్నారు. ఎవరైనా బాలికలను ఇబ్బంది పెట్టినట్లయితే, అటువంటి వ్యక్తులకు కఠినమైన శిక్షలు అమలు చేయబడతాయన్నారు. వారి భద్రతకు సంబంధించిన అంశాల్లో ఎవరికీ మినహాయింపు లేదు అని చెప్పారు. అలానే బాలికల సెల్‌ఫోన్ తో అపరిచిత వ్యక్తిలు గుర్తించి అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక చేశారు. సెల్‌ఫోన్లు కూడా అనేక సమస్యలకు మూలంగా మారుతున్నాయని, సెల్‌ఫోన్ వాడకంలో జాగ్రత్తగా ఉండాలని ఎస్సై సూచించారు. అపరిచితులతో అనవసర సంబంధాలు అనేక సమస్యలకు దారితీస్తాయని,బాలికలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏ చిన్న పొరపాటు జరిగినా, అది పెద్ద సమస్యకు దారి తీసే అవకాశం ఉందని, సమస్యలను మనమే ఆహ్వానించుకోవద్దు అని హెచ్చరించారు.

**పోలీస్ పికెటింగ్ కొనసాగింపు**

గ్రామ పెద్దలు నామ వెంకన్న బాబు,కర్ర నాగేశ్వరరావు లాంటి ప్రతినిధులు,నాలుగు గంటల పాఠశాల సమయానికి పోలీస్ పికెటింగ్ కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు.ఈ విజ్ఞప్తికి స్పందించిన ఎస్సై,పోలీస్ పికెటింగ్ తోపాటు మా బృందం తరచూ పర్యవేక్షణ చేస్తుందన్నారు.పాఠశాలకు సంబంధం లేని ఎవరు వచ్చినా, ప్రధానోపాధ్యాయ అనుమతి లేకుండా వారిపై చర్యలు తీసుకుంటాం అని చెప్పారు.ఈ సదస్సు బాలికలకు విద్యలో ఎదురయ్యే ఆటంకాలను అధిగమించేందుకు శక్తివంతమైన అస్త్రంగా నిలిచింది.బాలికల భద్రతకు సంబంధించిన ప్రతి అంశాన్ని సీరియస్‌గా తీసుకుంటామని, పోలీసులు ఎప్పుడూ అండగా ఉంటామని ఎస్సై స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయిని సిహెచ్.రత్న పద్మావతి, జిల్లా సైన్స్ అధికారి గిరిజాల వి.ఎస్. సుబ్రహ్మణ్యం,ఆంగ్ల ఉపాధ్యాయులు ఆరవ విశ్వేశ్వరరావు, సీనియర్ ఉపాధ్యాయులు పసుపులేటి మెహర్ సుజాత,వ్యాయామ ఉపాధ్యాయులు తోట నాగమణి,పోలీసులు ప్రియాంక దుర్గ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సాయి దివ్య ఆశీస్సులు తీసుకున్న మెట్ల

**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్:** గురువారం డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణం, కల్వకొలను వీధి, మోబర్లీపేట, అమలాపురం పట్టణంలో ప్రప్రథమ సాయి మందిరం మరియు ఈస్ట్ షిరిడిగా ప్రసిద్ధిగాంచిన, శ్రీ గణపతి శివరామకృష్ణ మారుతి దత్తాత్రేయ సహిత శిరిడి సాయి మందిర పుణ్య తిథి మహోత్సవ అన్న ప్రసాద కార్యక్రమానికి హాజరై శ్రీ సాయి దివ్య ఆశీస్సులు తీసుకోని అన్నప్రసాదం స్వీకరించి, కమిటీ సభ్యులకు అభినందనలు తెలియజేసిన, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు.. ఈ కార్యక్రమం లో మున్సిపల్ కౌన్సిలర్ బొర్రా వెంకటేశ్వరరావు, అమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు ఇంచార్జ్ చైర్మన్ జంగా అబ్బాయి వెంకన్న, శిరంగు కృష్ణ కుమార్, రంకిరెడ్డి కాశీ విశ్వనాథ్, సుంకర వెంకన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఒక్క పశువుని కూడా వదలకుండా లెక్క పెట్టండి

### జిల్లా కలెక్టర్ అర్.మహేష్‌కుమార్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** అక్టోబర్ 25 నుంచి 21వ అఖిలభారత పశు గణన దేశవ్యాప్తంగా ప్రారంభం. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 426 రెవెన్యూ గ్రామాలలో 285 మంది ఎన్యుమరేటర్లు సర్వే చేసేందుకు సిద్ధం. ఈ నెల 25 నుండి 21వ అఖిలభారత పశుగణన దేశవ్యాప్తంగా మొదలవబోతోందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని 426 రెవెన్యూ గ్రామాలలో ఇదివరకే గుర్తించిన 285 మంది ఎన్యుమరేటర్లు ఈ సర్వే చేపట్టనున్నారన్నారు. వీరికి పశుగణన మొబైల్ అప్లికేషన్ వినియోగించడంపై గత ఆగస్టు నెలలో నాలుగు రోజులపాటు సెన్సస్ మొబైల్ యాప్ వాడకం, ప్రతి ఇంటికి తిరిగి డేటా సేకరించడం, డేటాను పొందుపరచడం, సూపర్వైజర్లు సర్వేను ఎలా పర్యవేక్షించాలి అనే అంశాలపై అమలాపురంలో శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగిందన్నారు. ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ పశుగణన ను ఎన్యుమరేటర్లు ప్రతి గడపకు వెళ్లి ఏ ఒక్క పశువును వదలకుండా లెక్క పెట్టవలసిందిగా ఆదేశించామన్నారు. ఈ డేటా ఆధారంగానే వివిధ నూతన పథకాలను పశుసంవర్ధక శాఖ రూపకల్పన చేస్తుందన్నారు. ప్రతి గ్రామంలో ఆవులు, గేదలు, గొర్రెలు, మేకలు, పందులు, కోళ్లతో పాటు వీధి కుక్కలు, ఆంబోతులను కూడా లెక్కించనున్నారని కలెక్టర్ తెలిపారు. 2019 వ సంవత్సరంలో జరిగిన 20వ పశు గణన ప్రకారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 75460 ఆవులు, 153542 గేదెలు, 25111 గొర్రెలు, 23518 మేకలు, 6268 పందులు, 57 లక్షల కోళ్లు ఉన్నాయని తెలిపారు. భారతదేశంలో 1912లో మొదలైన ఈ పశుగణన ప్రతి ఐదు సంవత్సరా లకు నిర్వహిస్తారన్నారు. పశు జనన మరణాలు మానవుల కంటే త్వరగా జరగడం, వ్యాపార నిమిత్తం పశువులను వివిధ ప్రదేశాలకు తరలించుట కారణంగా పశువుల గణాంకాలు త్వరగా మారిపోయే పరిస్థితి ఉన్న నేపథ్యంలో జనగణన మాదిరి పది సంవత్సరాలకు కాకుండా ప్రతి ఐదు సంవత్సరాలకు ఈ సర్వే నిర్వహిస్తారని కలెక్టర్ పేర్కొన్నారు.

## దోమల నియంత్రణకు గంబుషియా చేప పాత్ర కీలకం

**గణపవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** దోమలు నియంత్రణ కు గంబుషీయా చేప పాత్ర కీలకం మని గణపవరం కమ్యూనిటి ఎల్త్ అధికారి జాలాదివిల్సన్ బాబు అన్నారు. గురువారం స్థానిక ఒకట సచివాలయ పరిధిలోగల హరిజనపేట వద్ద ఉన్న నీటీ నిలవలలో గంబూషీయా చేపలనువదిలారు. ఈచేపలు వలన దోమలు నియంత్రణ చేయటం సాధ్యపడుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు ఎం యేహన్ , జి శ్రీనివాస్, ఎం నల్లయ్య, ఏఎన్ ఎంపి. పుష్పవతి పాల్గొన్నారు.

## అంగన్వాడీస్కూల్‌లలో సౌకర్యాలకు నిధులు మంజూరు

### - మంత్రి సంధ్యారాణి



**అమరావతి, విశ్వం వాయిస్ న్యూస్ :** అంగన్వాడీల్లో తాగునీరు, మరుగుదొడ్లకు రూ. 52 కోట్లు మంజూరు చేసినట్లు మంత్రి సంధ్యారాణి తెలిపారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖపై సచివాలయంలో సమీక్ష నిర్వహించి మాట్లాడారు. అంగన్వాడీల్లో పౌష్టికాహారం అందించాలని అధికారులకు సూచించారు. అన్ని సౌకర్యాలు సరైన రీతిలో ఉండేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సమావేశంలో జిల్లాల ఐసీడీఎస్ పీడీలు, ఆర్జేడీలు పాల్గొన్నారు.

## వెన్నెల ఆత్మహత్యపై సమగ్ర దర్యాప్తు చేయాలి

**ఆలమూరు, విశ్వం వాయిస్ న్యూస్ :** మండలంలోని చెముడులంక శ్రీషిరిడి సాయి విద్యానికేతన్ స్కూల్ యాజమాన్యాన్ని విద్యార్థి వెన్నెల ఆత్మహత్యపై పి డి ఎస్ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి బి.సిద్దు ప్రశ్నించారు. ఈ విద్యా సంస్థలో నర్సరీ నుండి ఇంటర్మీడియట్ వరకు నడుస్తుందన్నారు. ఈ స్కూల్లో పదో తరగతి చదువుతున్న చెక్కపల్లి వెన్నెల యాజమాన్యం వేధింపుల వల్లే ఆత్మహత్య చేసుకున్నదన్న ఘటనపై పిడిఎస్యు నాయకులు పూర్తి స్థాయిలో విచారించారు. రాష్ట్ర, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్ యాజమాన్యాలు ర్యాంకుల కోసం విద్యార్థుల మీద ఒత్తిడి తెస్తున్నారన్నారు. సెలవు రోజుల్లో కూడా విద్యాసంస్థలు తెరవడం వల్ల విద్యార్థులు మానసికంగా కృంగిపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. ప్రభుత్వం తక్షణమే సెలవు రోజుల్లో విద్యాసంస్థలు తీయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కార్పొరేట్ యాజమాన్యాలు ర్యాంకుల కోసం విద్యార్థుల జీవితాన్ని బలి తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దసరా సెలవు రోజుల్లో శిరిడి సాయి విద్యానికేతన్ పాఠశాల తీయడం వల్ల వెన్నెల జిల్లా కలెక్టర్ కి శర్వాణిలో మెసేజ్ చేయగా విషయం యాజమాన్యం దృష్టికి వచ్చింది.

## నూతన బస్సు సర్వీసును ప్రారంభించిన ఎమ్.ఎల్.ఎ.



**అమలాపురం టౌన్. విశ్వం వాయిస్ న్యూస్ :** అమలాపురం పట్టణం బస్ డిపో నుండి విజయవాడ వెళ్లే నూతన బస్సు సర్వీసును ప్రారంభించిన, అమలాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మరియు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు. ఈ కార్యక్రమం లో పట్టణ టీడీపీ అధ్యక్షులు తిక్కిరెడ్డి నేతాజీ సుభాష్ చంద్రబోస్, ఉపాధ్యక్షులు శెట్టిబత్తుల దిన్నాబాబు, అమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు ఇంచార్జ్ చైర్మెన్ జంగా అబ్బాయి వెంకన్న, మున్సిపల్ కౌన్సిలర్ అబ్బిరెడ్డి చంటి, మాజీ కౌన్సిలర్ వెలగట్ల లక్ష్మణరావు, జనసేన కౌన్సిలర్ ఏడిద శ్రీను, నియోజకవర్గం టి.యన్.టి.యు.సి. అధ్యక్షులు వలవల శివరావు, సుబ్బాలమ్మ దేవస్థానం మాజీ అధ్యక్షులు పెద్దిరెడ్డి పుల్లయ్య నాయుడు, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, దేశినీడి శ్రీనివాస్, రాయపురెడ్డి సూరి బాబు, గుమ్మళ్ల చిన్నా, కొప్పుల బాబి తదితరులు పాల్గొన్నారు.

## స్కేటింగ్‌లో జాతీయ స్థాయి అర్హత పొందిన శ్రీధర్



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి అర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం పట్టణం, సూర్యనారాయణ పేట వాస్తవ్యులు కే.ఎన్. మూర్తి కుమారుడు, స్కేటింగ్‌లో జాతీయ స్థాయి అర్హత పొందిన చి. శ్రీధర్ బాబు రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబును మర్యాదపూర్వకంగా కలిసినాడు. స్కేటింగ్‌లో జాతీయస్థాయి అర్హత పొందిన చి. శ్రీధర్‌కి మెట్ల రమణబాబు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ నాయకులు, మాజీ జడ్పీటీసీ దేశంశెట్టి లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు నిర్దేశించిన సభ్యత్వాలను పూర్తి చెయ్యాలి



**అమలాపురం టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ ,అమలాపురం పార్లమెంట్ జిల్లా క్రియాశీలక సభ్యత్వ నమోదు కర్యసాల 2024 కోకా విలాస్ లో ఈ రోజు బిజెపి జిల్లా అధ్యక్షుడు యాళ్ళ వెంకట రామ్ మోహన్ రావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంఘటన మంత్రి మధుకర్ జి, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు అయ్యాజీ వేమ మనేపల్లి పాల్గొన్నారు. సభాధ్యక్షుడు యాళ్ళ వెంకట రామ్ మోహన్ రావు మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ జిల్లాకు నిర్దేశించిన సభ్యత్వాలను పూర్తి చెయ్యాలని, మండల అధ్యక్షులు మరింతగా కృషి చేసి ప్రతి మండలంలో బూత్ లెవెల్ లో మరిన్ని సభ్యత్వాలు పూర్తి చెయ్యాలని కోరారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన మధుకర్ జి మాట్లాడుతూ జిల్లాలోని ప్రతీ మండలంలో ఉన్న శక్తి కేంద్ర ల ఇన్చార్జి లు బూత్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు పూర్తి చేసిన సభ్యత్వాలను పరిశీలించి తగిన సూచనలు చేశారు. ఈ కార్యమంలో జిల్లా ఇన్చార్జి పోట్లూరి రామ్ మోహనరావు, అనకాపల్లి జిల్లా ఇన్చార్జి కర్రి చిట్టిబాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలురి సత్యనందం, పార్లమెంట్ జిల్లా ఇన్చార్జి ఇళ్ల సత్యనారాయణ, నరసాపురం ఇన్చార్జి తమలంపూడి రామకృష్ణ రెడ్డి, సీనియర్ నాయకులు ఆర్ వి నాయుడు, జిల్లా ప్రధాన కార్యదర్శులు మోకా వెంకట సుబ్బారావు, ఇళ్ళ వెంకటేశ్వరావు, గణిశెట్టి వెంకటేశ్వరావు, చీకరమేల్లి వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులు దూరి రాజేష్, కొనా సత్యనారాయణ, తలటం అమ్మాజీ, మహిళా మోర్చా రాష్ట్ర కన్వీనర్ ఆకుమర్తి బేబీ రాణి, నారీ శక్తి రాష్ట్ర కన్వీనర్ చిట్టూరి రాజేశ్వరి, మహిళా మోర్చా రాష్ట్ర స్పెషల్ ఇన్వైటి యనమదుల రాజ్యలక్ష్మి, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు చిలకమర్తి కస్తూరి, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు విల్ల దొరబాబు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కొండేటి ఈశ్వర్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్లు, మండల అధ్యక్షులు, బూత్ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.





కాకినాడ కచేరిపేటలో ఉన్న

## బ్రాందీ షాప్ వెంటనే తొలగించాలి

**- శ్రామిక మహిళలు డిమాండ్**

**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** కాకినాడ కచేరి పేట నందు ఉపాధ్యాయ సంగం బిల్డింగ్ దగ్గరలో ఉన్న బ్రాందీ షాపును తొలగించాలని డిమాండ్ చేస్తూ శ్రామిక మహిళలు పత్రికా ప్రకటనను విడుదల చేశారు. నిరంతరం ఈ రోడ్డు మార్గంలో పయనిస్తున్న మహి ళలకు ఇబ్బందికరంగా ఉన్నటువంటి ఈ బ్రాందీ షాపును తక్షణం తొలగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మహిళా నాయకురాలు దేవి, నసీఫా, భువనేశ్వరి, అప్పరి జహరి, నర్ల ఈశ్వరి శ్రామిక మహిళా శాఖ నాయకురాలు సిహెచ్ వేణి, ఐద్వా నాయకురాలు భూలక్ష్మి, రాణి మొదలైన వారు పాల్గొన్నారు.



## భూసమస్యల పరిష్కారానికే గ్రామసభలు:డీఐ అప్పారావు

**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్:** దశాబ్ద కాలం నుంచి గ్రామీణ ప్రాంతాల్లో పేరుకుపోయిన భూసమస్యలు పరిష్కరించడానికి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు డిస్ట్రిక్ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ కె.అప్పారావు తెలిపారు. కాకినాడ రూరల్ నియోజకవర్గం పరిధిలోని కరప మండలం వాకాడ గ్రామంలో గురువారం రీసర్వేలో వచ్చిన భూ సమస్యల వినతుల స్వీకరణ గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రీసర్వే డిప్యూటీ తహసీల్దార్ డి.దుర్గాప్రసాద్, ఆర్ఐ పవన్, టిడిపి కరప మండల అధ్యక్షులు దేవు వెంకటేశ్వరరావు, మాజీసర్పంచ్ పెంకే సోమరాజు, మాజీ ఉప సర్పంచ్ దూడల నారాయుడు కూటమి నాయకులు కామిరెడ్డి సురేష్, ఆకుల శ్రీను, బొంతు లోవరాజు, లకమన రాజు, అనిశెట్టి గంగాధర్, కొండేపూడి పాండవులు తదితరులు పాల్గొన్నారు.







కాకినాడ జిల్లా ఎడిషన్
విశ్వంవాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

## ఓటు మన భవిష్యత్తుకు పునాది

**యు.టి.ఎఫ్.కూనవరం**




**కూనవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండల కేంద్రంలోని విద్యా వనరులు కేంద్రంలో యు.టి.ఎఫ్.కూనవరం మండల కమిటీ తరపున ఆఫీస్ బేరర్స్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.నాగేశ్వరరావు, పి.కన్నారావు గార్లు మాట్లాడుతూ తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గం ఎన్నికలు మార్చి నెలలో జరుగుతున్న నేపథ్యంలో ఓటరు నమోదు తేదీ వచ్చే నెల 6వ తేదీ వరకు ఓటు నమోదు కార్యక్రమం ఆఫ్లైన్ గానీ, ఆన్లైన్ గానీ ఓటు హక్కు ను నమోదు చేసుకొనే అవకాశం ఉన్నందున తప్పకుండా మీ ఓటు త్వరగా నమోదు చేయించగలరనీ,ఓటు అనే ఆయుధంతో ప్రభుత్వ రంగాన్ని కాపాడవలసిన బాధ్యత మీ అందరి పై ఉందని అలాగే గ్రాడ్యుయేట్ యం.ఎల్.సి ఓటరు నమోదు సంబంధించి ఎవరైతే 2021 నాటికి డిగ్రీ లేదా తత్సమాన కోర్సులు పూర్తి అభ్యర్థులు అందరూ కూడా ఓటర్లుగా నమోదు అయ్యే అవకాశం ఉన్నందున మీరు పని చేస్తున్న గ్రామంలోని అభ్యర్థులు అందరికీ తగు సమాచారాన్ని అందించి ఓటరు నమోదు అయ్యే విధంగా తగు సూచనలు సలహాలు ఇవ్వగలరనీ చెప్పారు.ఈ కార్యక్రమం లో రాంబాబు,సీత, శాంత, మహతి, నాగదుర్గ, ధనలక్ష్మి, జయలక్ష్మి, కుమారి తదితరులు పాల్గొన్నారు.

# విలీన మండలాల సమస్యలపై అమరావతిలో..!

**- వెలగపూడి సచివాలయంలో మంత్రి సంధ్యారాణికి వినతి - విలీన గోసను విన్నవించుకున్న నాయకులు మువ్వా శ్రీనివాస్ - సమస్యలపై ఇంచార్జ్ మంత్రి చొరవతో ప్రత్యేక దృష్టిసారింపు - ముంపు సమస్మల పరిష్కార దిశగా పడిన మొదటి అడుగు**

**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంప చోడవరం నియోజక వర్గంలోని విలీన ముంపు మండలాల సమస్యల పరిష్కార దిశగా జిల్లా ఇన్చార్జి మంత్రి సంధ్యారాణి చొరవతో మొదటి అడుగు పడిందని టిడిపి అరకు పార్లమెంట్ కార్యదర్శి మువ్వా శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇటీవల రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి గుమ్మడి సంధ్యారాణిని ఎటపాక మండల కేంద్రానికి చెందిన టిడిపి అరకు





పార్లమెంట్ కార్యదర్శి మువ్వా శ్రీనివాస్ కలిసి విలీన ముంపు మండలాల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జ్ మంత్రి సంధ్యారాణి స్పందించి విలీన మండలా ల్లోని సమస్యలపై దృష్టి పెడతామని మాట ఇచ్చారని మువ్వా శ్రీనివాస్ మీడియాకు తెలిపారు. ఈ క్రమంలో నాయకులు మువ్వా శ్రీనివాస్‌కు అమరావతి వెలగపూడి సచివాలయంలోని మంత్రి సంధ్యారాణి పేషి నుండి మరలా పిలుపు రావడంతో గురువారం మంత్రిని కలిసి మువ్వా శ్రీనివాస్ పలు సమస్యలు వివరించినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రి సంధ్యారాణి సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేసినట్లు మువ్వా మీడియాకు తెలిపారు. ఎటపాక మండలంలోని పలు పాఠశాలల భవనాలు, విద్యార్థుల కష్టాలపై మంత్రికి వివరించారు. గోదావరి వరదలు, బాధితుల కష్టాలు, పోలవరం పరిహారం చెల్లింపులో గందరగోళం వంటి అంశాలపై తెలియజేశామన్నారు. పోలవరం నిర్వాసితుల సమస్యలను తెలిపారు. ప్రస్తుతం నెలకొన్న విద్యా, వైద్యం సమస్యలు పరిష్కరించాలని, ఎటపాక నుండి తురుబాక వరకు 9 కిమీల రోడ్డు పాడై గుంతలు, గుంతలుగా ఏర్పడి చాలా దారుణంగా తయారైందని, ఆ రహదారికి వెంటనే మరమత్తులు చేపట్టాలన్నారు. చదువుకునే విద్యార్థుల కోసం పాఠశాలలు కాలేజీలు ఏర్పాటు చేయాలని, అంతర్గత రహదారులు నిర్మించాలని, వ్యవసాయ సాగునీటి కోసం ఇరిగేషన్, త్రాగునీటి కోసం గోదావరి నీరు ఏర్పాటు చేయాలని, గిరిజనుల కోసం వ్యవసాయ బోర్లు, మోటార్లు మంజూరు చేయాలని, ప్రభుత్వ కార్యాలయాల్లో ఉద్యోగులను భర్తీ చేయాలని, గోదావరి నది ఒడ్డున మోటార్లకు విద్యుత్ లైన్ ఏర్పాటు, రాజుపేటలో విద్యుత్ సౌకర్యం వంటి పలు సమస్యలు జిల్లా ఇంచార్జ్ మంత్రి సంధ్యారాణికి తెలియజేసినట్లు మువ్వా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గోడేటి రవికుమార్, సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు, రైతు నాయకులు మువ్వా రాంప్రసాద్, గిరిజన విభాగం కార్యదర్శి ఉయిక ముత్తయ్య, ఎస్సి సెల్ కార్యదర్శి పసుపులేటి రాంబాబు, తెలుగు యువత అలవాల ముకేష్ తదితరులు పాల్గొన్నారు.

తొలిసారి భద్రాద్రి జిల్లాలో

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ పర్యటన

**- సారపాక ఐటీసీ గెస్ట్ హౌస్‌లో గవర్నర్‌కు వసతి ఏర్పాట్లు**
**- గవర్నర్‌కు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే, అధికారులు**



**భద్రాద్రి కొత్తగూడెం, విశ్వం వాయిస్ న్యూస్ :** జిల్లా పర్యటనలో భాగంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ తొలిసారి భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో పర్యటించనున్నారు. అందులో భాగంగా గురువారం జిల్లాకు చేరుకున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు బూర్గంపాడు మండలం సారపాక ఐటీసీ గెస్ట్ హౌస్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి.రాహుల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఘనస్వాగతం పలికారు. అనంతరం గవర్నర్ వర్మకు పుష్పగుచ్చం అందజేసే సన్మానించారు. పోలీసు అధికారులు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఈవో రమాదేవి, అర్చకులు భద్రాచలం పర్యటనకు వచ్చిన గవర్నర్ ను మర్యాద పూర్వకంగా కలిసి స్వామివారి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ వేణుగోపాల్, భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

బయోమెథనేషన్ ప్లాంట్ ఏర్పాటు

# కాకినాడకు గర్వకారణం

**ప్లాంట్ ఏర్పాటుకు భూమి పూజ చేసిన కమిషనర్ భావన, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ**





**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్ :** స్మార్ట్ సిటీ కాకినాడలో తడి చెత్త నుంచి బయోగ్యాస్‌ను ఉత్పత్తి చేసే బయోమెథనేషన్ ప్లాంట్(వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్) నిర్మాణం చేపట్టడం ఓ చరిత్ర అని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన ఐఏఎస్ అన్నారు. స్థానిక దుమ్ముల పేటలో రూ.20 కోట్ల నిధులతో ప్రభుత్వ మరియు ప్రైవేటు భాగస్వామ్యంతో రోజుకి 40 టన్నులు సామర్థ్యంతో ఏర్పాటు చేస్తున్న బయో-మెథనేషన్ ప్లాంట్ (వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్) నిర్మాణ పనులకు కమిషనర్ భావన ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీతో కలిసి భూమి పూజ చేశారు. శంకుస్థాపన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ చెప్పినట్టుగా చెత్త నుంచి సంపద సృష్టించేలా తడి చెత్త నుంచి మీథేన్ గ్యాస్‌ను ఉత్పత్తి చేసి భవిష్యత్తులో పైపు లైన్ల ద్వారా, కాకినాడ నగరంలోని వాహనాలకు అందుబాటులోకి తీసుకురానున్నామని తెలిపారు. ఇటువంటి ప్లాంట్ కాకినాడ నగరంలో ఏర్పాటు చేయడం ఎంతో గర్వకారణమన్నారు. ప్లాంట్ రోజుకు 40 మెట్రిక్ టన్నుల తడి చెత్తను ప్రాసెస్ చేస్తుందని, ఇది డంపింగ్ యార్డ్ వద్ద వ్యర్థాలను డంపింగ్ సమస్యను పరిష్కరిస్తుందని తెలిపారు. ఈ ప్రాజెక్ట్ పర్యావరణ కాలుష్యం, కార్బన్ ఉద్గారాలను తగ్గిస్తుందని వెల్లడించారు. ఘన వ్యర్థాల నిర్వహణ కోసం అందుబాటులో ఉన్న ఉత్తమ పద్ధతుల్లో ఇది ఒకటి అని తెలిపారు. ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ.. చెత్త నుంచి బయోగ్యాస్‌ను ఉత్పత్తి చేసే ప్లాంట్ ఏర్పాటు కాకినాడ నగరంలో ఏర్పాటు చేయడం శుభపరిణామమన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఈ కామేశ్వరరావు, ఈఈ మత్స్యరాజు, ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీ చరణ్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమత్ నామంతో పులకించిన భద్రగిరి

**- రామాలయంలో 108వ సుందరకాండ పారాయణం**





**భద్రాచలం, విశ్వం వాయిస్ న్యూస్ :** భద్రాద్రి శ్రీ సీతారాముల వారి పుణ్యక్షేత్రం గురువారం శ్రీరామ, హనుమత్ నామంతో మారుమ్రోగింది. భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో 108వ సుందరకాండ పారాయణం పట్టణానికి చెందిన సుందరకాండ రామదండు బృందంచే ఘనంగా నిర్వహించారు. ముందుగా స్థానిక తాతగుడి సెంటర్ నుండి శోభాయాత్రగా శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి చేరుకుని, శ్రీరామ నామంతో గిరి ప్రదక్షణ నిర్వహించి అనంతరం ఆలయ ప్రాంగణంలో సుందరకాండ పారాయణ చేశారు. ఈ కార్యక్రమంలో రామదండు బృందం వారు పాల్గొన్నారు.

అందరం శ్రమిద్దాం.. ఎమ్మెల్సీ అభ్యర్థి

## పేరాబత్తుల రాజశేఖర్‌ను గెలుపించుకుందాం

**- కాకినాడ సిటీ నియోజకవర్గం కూటమి విస్తృత స్థాయి సమావేశంలో కొండబాబు, రాంభూపాల్‌రెడ్డి**



**కాకినాడ సిటీ, విశ్వం వాయిస్ న్యూస్** రానున్న ఉమ్మడి తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరానికి అఖండ విజయం చేకూర్చేందుకు ప్రతి ఒక్కరూ పూర్తి స్థాయిలో శ్రమించాలని కూటమి నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయలసీమ శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి హాజరయ్యారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి జరుగుతున్న ఓటరు నమోదు తదితర అంశాలపై కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు గురువారం శాసనసభ్యులు వనమాడి కొండబాబు అధ్యక్షతన కాకినాడ సిటీ నియోజకవర్గ కూటమి విస్తృతి స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, జనసేన నగర అధ్యక్షులు మరియు రాష్ట్ర సివిల్ సప్లై చైర్మన్ తోట సుదీర్, బిజెపి జిల్లా అధ్యక్షులు చిలుకూరు రామ్ కుమార్, ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ తదితరులు ప్రసంగించారు. ముందుగా స్వర్గీయ నందమూరి తారక రామారావు గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ సాధారణ ఎన్నికలకు, ఎమ్మెల్సీ ఎన్నికలకు చాలా తేడా ఉంటుందని, గతంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు వేసినప్పటికీ పట్టభద్రులు మళ్లీ ఓటరుగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్సీ ఎన్నికలు అయిన తరువాత ఆ ఓటు



రద్దవుతుందని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు వేయాలంటే ఖచ్చితంగా డిగ్రీ పూర్తి చేసి మూడేళ్లు కావాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, తలాటం సత్య, పెంకే శ్రీనివాస్ బాబా, నాగిడి నాగేశ్వరరావు, అడబాల సత్యనారాయణ, పెసింగి ఆదినారాయణ, గ్రంధి నారాయణరావు, సుంకర తిరుమల్ కుమార్, కొండమూరి సత్యనారాయణ, బిజెపి నాయకులు కొండేటి గంగాధరం, హరి రామ ప్రసాద్, కర్రి పాపారావు, గాలి దేవర శేఖర్, దొడ్డి వీరేంద్ర, జనసేన నాయకులు అట్ల సత్యనారాయణ, పి. రాజేశ్వరి, లీల, జనసేన జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆదమరిస్తే అంతే సంగతులు

**సామర్లకోట, విశ్వం వాయిస్ న్యూస్:** సామర్లకోట పట్టణంలో ఆదమరిచి ప్రయాణించామా ప్రమాదానికి గురికాక తప్పదు. కారణం ఏళ్లనాటి కల్వర్టులు శిథిలమైన ప్రమాదకరంగా మారాయి. ఇక్కడ ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు, స్థానికులు ఆందోళన చెందుతున్నారు. నీలమ్మ చెవువు గట్టుపై తోట గోపాలకృష్ణ ఉన్నత పాఠశాలకు వెళ్లే రోడ్డుకు మధ్యలో కల్వర్టులు గోతులు పడి అత్యంత ప్రమాదకరంగా మారాయి. ఏళ్ల తరబడి ఈ పరిస్థితి ఉన్నా మున్సిపల్ అధికారులు పట్టనట్టు వ్యవహరిస్తున్నారు. వందలాది మంది విద్యార్థులు ప్రతి రోజూ ఈ రహదారి మీదుగానే రాకపోకలు సాగిస్తున్నారు.



కల్వర్టులపై ఉన్న గోతుల్లో పడి విద్యార్థులు గాయపడిన ఘటనలు కోకొల్లలు. కల్వర్టుల మరమ్మతుల కోసం సిమెంట్ బల్లలు ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. రోడ్డు పక్కన సిమెంట్ దిమ్మలు వేసినా వాటిని అమర్చకుండా వదిలేశారు. రాత్రి సమయాల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉంది.

భవన నిర్మాణ

## కార్మికులకు పని కల్పించాలి

**గొల్లప్రోలు, విశ్వం వాయిస్ న్యూస్:** భవన నిర్మాణ కార్మికులకు పనులు కల్పించాలని, ఇసుకను ఉచితంగా అందుబాటులో తీసుకురావాలని కోరుతూ మండలంలోని చేబ్రోలులో డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ క్యాంపు కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కార్మికులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా యూనిన్ పిఠాపురం పట్టణ అధ్యక్షులు డి.సత్యనారాయణ, చేబ్రోలు నాయకులు పి.రమణ, యు.కొత్తపల్లి నాయకులు సిహెచ్.సాంబశివ మాట్లాడారు. అధికారంలోకి వస్తే ఇసుకను ఉచితంగా ఇస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారన్నారు. అధికారంలోకి వచ్చి నాలుగు నెలలైనా నేటికీ ఇసుకను అందుబాటులోకి తీసుకురాలేదన్నారు. దీంతో నిర్మాణాలు నిలిచిపోయి భవన నిర్మాణ కార్మికులు ఉపాధి దూరమయ్యారన్నారు. వారి కుటుంబాలు దుర్భర జీవనం సాగిస్తున్నాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఇసుకను అందుబాటులోకి తేవాలన్నారు. ఇసుక సరఫరాపై ప్రభుత్వం స్వయం పర్యవేక్షణ ఉండాలన్నారు. ఎన్నికల సమయంలో భవన నిర్మాణ రంగ కార్మికులు సంక్షేమ బోర్డును పునరుద్ధరిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో కె.చిన్న, విశ్వనాథం, కె.రమణ, నందీశ్వరరావు, పి.వీరబాబు, ఎస్.సత్తిబాబు, కెవిపి. సత్యనారాయణ, డి.నాగేశ్వరరావు, ఎ.వాసు, ఎం.సత్తిబాబు, కరణం శ్రీను, వజ్రం తదితరులు పాల్గొన్నారు.

## నేడు సీతానగరం

# తేదేపా మండల స్థాయి సమావేశం



**సీతానగరం, విశ్వం వాయిస్ న్యూస్:** సీతానగరం మండలం తెలుగుదేశం కుటుంబ సభ్యులకు 25-10-2024 శుక్రవారం మధ్యాహ్నం 3.00 గంటలకు బూరుపూడి జంక్షన్ దగ్గర ఉన్న టిడిపి నియోజకవర్గ కార్యాలయంలో బొడ్డు వెంకటరమణ చౌదరి ఆదేశానుసారం సీతానగరం మండల స్థాయి సమావేశం జరుగుతున్నందున ఈ యొక్క మీటింగ్ కి సీతానగరం మండలంలోని మండల ముఖ్య నాయకులు, గ్రామ నాయకులు, క్లస్టర్ ఇన్చార్జిలు, యూనిట్ ఇన్చార్జిలు, బూత్ ఇన్చార్జిలు తప్పనిసరిగా పాల్గొని మీయొక్క సమస్యలను ఈ యొక్క సమావేశం ద్వారా రాజానగరం నియోజవర్గ తెలుగుదేశం ఇన్చార్జ్ అయిన బొడ్డు వెంకటరమణ చౌదరి దృష్టికి తీసుకువెళ్తారని ప్రతి ఒక్కరిని తెలియజేయడమైనది.

## జంబుపట్నం రెవెన్యూ సదస్సులో

# 35 సమస్యలు - సుస్వాగతం




**కోరుకొండ, విశ్వం వాయిస్ న్యూస్:** గత ప్రభుత్వం జగనన్న భూ హక్కు చట్టంలో భాగంగా నిర్వహించిన రీ సర్వేలో దొర్లిన తప్పులను సత్వరమే పరిష్కరిస్తామని కోరుకొండ తాసిల్దార్ సుస్వాగతం అన్నారు. గురువారం జంబుపట్నం సచివాలయం వద్ద సర్పంచ్ వుల్లి అప్పన్నదొర ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సులో రెవెన్యూ , రీ సర్వేకు సంబంధించి 35 సమస్యలు అందాయన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుస్వాగతం, రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ మాధవి, వీఆర్వో శ్రీనివాస్, సెక్రెటరీ మదర్ బీబీ, రెవెన్యూ , సచివాలయ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.


విశ్వం వాయిస్
అవినీతిపై- అక్షరసమరం...
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

తూర్పు గోదావరి జిల్లా ఎడిషన్

శుక్రవారం/25/అక్టోబర్/2024
www.viswamvoice.com






## గోదావరిపై టూరిజం సౌజన్యంతో

# తొలి ఫ్లోటింగ్ రెస్టారెంట్

- కిలపర్తి శ్రీనివాసరావు సారధ్యంలో సిల్వర్ స్వాన్ 'ఆహ్వాన కిచెన్'
- 27న లాంఛనంగా ప్రారంభం ..
- మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు, అధికారులు రాక



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** పర్యాటక శాఖ సౌజన్యంతో గోదావరిపై తొలిసారిగా ఫ్లోటింగ్ రెస్టారెంట్ సిద్ధం అయింది. కంబాలచెర్వు పార్కు నిర్వహణ చూస్తున్న కిలపర్తి శ్రీనివాస్ సారధ్యంలో సిల్వర్ స్వాన్ రెస్టారెంట్ అండ్ ఎంటర్టైన్ మెంట్స్ నిర్వహణలో తొలిసారిగా గోదావరి ఇసుక తిన్నెల్లో రెస్టారెంట్ నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తిచేశారు. ఈనెల 27వ తేదీ ఆదివారం ఉదయం 10న్నర గంటలకు రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ప్రారంభిస్తారు. ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి, సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ, టూరిజం, ఇరిగేషన్, మున్సిపల్ కార్పొరేషన్, పోలీసు అధికారులు, పలువురు ప్రముఖులు హాజరవుతారు. రెస్టారెంట్ ఎంటర్ టైన్మెంట్ రంగంలో మూడు దశాబ్దాలుగా అనుభవం గల కిలపర్తి శ్రీనివాసరావు టూరిజం నుంచి బోటును టెండరులో దక్కించుకుని ఇసుకు తిన్నెలపై రెస్టారెంట్ కి ఏర్పాట్లు చేసారు. శ్రీ ఉమా మార్కండేయేశ్వర స్వామి ఆలయం సమీపంలోని లాంచీలరేవు నుంచి ఎపి టూరిజం బోట్స్ ద్వారా ప్రయాణించి, ఇసుక తిన్నెల దగ్గర గల ఫ్లోటింగ్ రెస్టారెంట్ దగ్గరకు చేరుకోవచ్చు. సరికొత్త రుచులతో నోరూరించే వెజ్,నాన్ వెజ్ ఐటమ్స్,అన్ని రకాల స్నాక్స్ అందుబాటులో ఉండేలా పక్కా ఏర్పాట్లు చేసారు. ముఖ్యంగా కిట్టీ పార్టీలు, బర్త్ డే పార్టీలు గోదావరిలో ఆనందోత్సాహాల మధ్య నిర్వహించుకోడానికి అనువుగా ఫ్లోటింగ్ రెస్టారెంట్ అందుబాటులోకి తెస్తున్నారు.

## నా సంకల్పం గొప్పది.. నా ఆలోచన గొప్పది...

# హామీలు అమలవుతున్నాయి

- రాజమండ్రి పూర్వవైభవం దిశగా అభివృద్ధి - నాపుట్టినరోజైన 26న మరో తీపికబురు చెబుతా - ఆరోజున టెంపుల్ టూరిజం ప్రారంభం - మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నాం - ఆరోగ్య రాజమహేంద్రవరం సాకారమవుతోంది - రాజమండ్రిని స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దుతున్నాం - బ్లేడ్, గంజాయి బ్యాచ్‌ల నియంత్రణ - "షీ"టీం మళ్ళీ రంగంలోకి - ఇసుక, మద్యం వ్యాపారాలకు నేను దూరం - షైఓవర్ కాంట్రాక్టరును ఇబ్బంది పెడుతున్న మాజీ ఎంపీ భరత్ - టీడీపీ సభ్యత్వ నమోదు విజయవంతం చేయాలి - రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** నా సంకల్పం గొప్పది.. నా ఆలోచన గొప్పది.. అందుకే ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్ని నాలుగున్నర నెలల్లోనే అమలుకు నోచుకుంటున్నాయని రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) వ్యాఖ్యానించారు. ఎన్నికల ముందు రాజమండ్రి నగర ప్రజలకు ఐదు హామీలు ఇచ్చాను. గెలిపించిన ప్రజల కోసం నాలుగున్నర నెలల్లోనే అవి అమలుకు నోచుకుంటున్నాయని అన్నారు. రాజమండ్రి ప్రెస్ క్లబ్‌లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ రాజమండ్రికి పూర్వవైభవం తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. బ్లేడ్ బ్యాచ్, గంజాయి బ్యాచ్‌ల ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు వారిని పోలీసులు పూర్తిగా నియంత్రించారని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని,



షీ టీం మళ్ళీ పునః ప్రారంభిస్తున్నామని చెప్పారు. తన పుట్టినరోజైన 26వ తేదీన తన సొంత ఖర్చుతో ఆర్ట్స్ కళాశాల ఆవరణలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తున్నామని చెప్పారు. 26వ తేదీన రాజమండ్రి సరస్వతి ఘాట్ నుంచి పర్యాటక పుణ్య క్షేత్రాల దర్శనం బస్సు ప్రారంభిస్తున్నామని, కోరుకొండ, అన్నవరం, పిఠాపురం, ద్రాక్షారామం మీదుగా వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయానికి ఈ టూర్ ఉంటుందని వివరించారు. పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ సహకారంతో ఇది ప్రారంభిస్తున్నామని, రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ కోరిక మేరకు కోరుకొండ లక్ష్మీనరసింహ స్వామి ఆలయం కూడా ఈ టూరిజం ప్యాకేజీలో ఉందన్నారు. ప్రతి శని, ఆదివారాల్లో ఈపర్యాటక పుణ్య క్షేత్రాల టూర్ ఉంటుందని చెప్పారు. విలేకరుల సమావేశంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్‌కుమార్, రాజమండ్రి పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షు లు మజ్జి రాంబాబు, నగర టీడీపీ ప్రధాన కార్యదర్శి బుడ్డిగ రాధా, ఉపాధ్యక్షులు ఉప్పులూరి జానకి రామయ్య, కోశాధికారి శెట్టి జగదీష్, ఉమా మార్కండేయస్వామి ఆలయ మాజీ ఛైర్మన్ యిన్నమూరి దీపు, లీగల్ సెల్ రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు రాచపల్లి ప్రసాద్, మాజీ కార్పొరేటర్లు మాటూరి రంగారావు, కడలి రామకృష్ణ, 11వ డివిజన్ ఇన్‌ఛార్జ్ కంటిపూడి రాజేంద్ర ప్రసాద్, ఆర్యాపురం బ్యాంకు వైస్ ఛైర్మన్ పోలాకి పరమేష్, నగర ఎస్సీ సెల్ అధ్యక్షులు చాపల చిన్నరాజు తదితరులు పాల్గొన్నారు.

## భవిత సెంటర్‌లో

# పంతం కొండలరావు పుట్టినరోజు వేడుకలు




**ధవలేశ్వరం రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** విద్యా ప్రదాత ఆధ్యాత్మికవేత్త పంతం కొండలరావు పుట్టినరోజు సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ కాపు కార్పొరేషన్ మాజీడైరెక్టర్ ముద్దాల అను ఆధ్వర్యంలో ధవలేశ్వరం భవిత సెంటర్ నందు విద్యార్థులకు పుస్తకాలు పెన్సిళ్లు కేక్ కటింగ్ ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్ఫూర్తి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వికలాంగుల సెల్ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు ముత్యాలు పోసికుమార్ సత్య దంపతులు విచ్చేసి ముద్దాల అను పోసికుమార్ చేతుల మీదుగా విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు అను మాట్లాడుతూ ఎందరికో ఉపాధి కల్పిస్తు వేలాది పేద విద్యార్థులను స్వచ్ఛందంగా చదివిస్తున్న సిసిసి ఎండి పంతం కొండలరావు అని నేటి తరం రాజకీయ నాయకులు పంతం కొండలరావు చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకోవాలని తద్వారా మెరుగైన సమాజం కోసం పంతం చారిటబుల్ ట్రస్ట్ స్థాపించి ఎందరికో వైద్య సేవలు చేస్తున్న నాయకుడు పంతం కొండలరావు అని అను అన్నారు. పోసికుమార్ మాట్లాడుతూ రాజమండ్రి ఆధ్యాత్మిక కేంద్రంగా ఉండాలని తపనతో ప్రతి సంవత్సరం కోటిలింగాల మహోత్సవ కార్యక్రమంలో పంతం చేస్తున్న ఆధ్యాత్మిక సేవలను రాజమండ్రి వాసులు ఆదర్శంగా తీసుకుని ఆధ్యాత్మిక రాజమహేంద్రవరంగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

# మోరంపూడిప్లై ఓవర్ బ్రిడ్జిపై వీధి లైట్లు లేవు

- రోడ్డు మార్జిన్, రోడ్డు స్కట్స్ లేవు.. - రాత్రి వేళ భారీ వాహనాలు వెళుతున్నాయి.. ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు
- రిబ్బన్ కటింగ్ పై ఉత్సాహం తప్పిస్తే..ప్రమాదాలకు ఎవరు బాధ్యులు?
- జాతీయ రహదారి పక్కన మద్యం దుకాణాలా..? తొలగించకుంటే కోర్టుకు వెళతాం - రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ హెచ్చరిక

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** అధికారులు, ప్రస్తుత పాలకుల వ్యవహార తీరు చూస్తుంటే ప్రజల విలువైన ప్రాణాలతో ఆటలాడుకుంటున్నట్టు ఉందని రాజమండ్రి మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఉదయం మోరంపూడి ఫ్లై





ఓవర్ బ్రిడ్జిని మాజీ ఎంపీ భరత్, పలువురు వైఎస్సార్ సీపీ నేతలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రిబ్బన్ కట్ చేయాలనే ఆతృత తప్పిస్తే..ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై ప్రమాదాల నివారణకు అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం దారుణమని అన్నారు. కనీస ఇంగిత జ్ఞానం కూడా లేదన్నారు. నగర వాసుల దశాబ్దాల కల ఈ 'ఫ్లై ఓవర్ బ్రిడ్జి' అన్నారు. పది పదిహేను సంవత్సరాలు అధికారంలో ఉన్న ప్రభుత్వాలు పట్టించుకోలేదన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎంపీగా నేను మోరంపూడి ఫ్లై ఓవర్ బ్రిడ్జికి కేంద్ర ప్రభుత్వంతో కొట్లాడి, లోక్‌సభలో పదేపదే ప్రస్తావించి సాధించానన్నారు. తీరా నిర్మాణం పూర్తయ్యాక కొత్త పాలకులు వచ్చి రిబ్బన్ కట్ చేశారన్నారు. కట్ చేస్తే చేశారు..కనీసం ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై లైటింగ్ ఏర్పాటు చేయలేదని, మలుపుల వద్ద రోడ్డు స్కట్స్, రోడ్డు మార్జిన్ తదితర కనీస ఏర్పాట్లు నేషనల్ హైవే అధికారులు చేయలేదన్నారు. జాతీయ రహదారి పీడీని ఇదే విషయంపై ప్రశ్నించినట్టు మాజీ ఎంపీ భరత్ తెలిపారు.

**జాతీయ రహదారి పక్కన మద్యం దుకాణాలా?!..**

జాతీయ రహదారి పక్కనే మద్యం దుకాణాల ఏర్పాటుకు అధికారులు ఎలా అనుమతిచ్చారో తెలియడం లేదని భరత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రూల్స్ ఉన్నాయని నగర పాలక సంస్థ అధికారులు చెబుతున్నారని, ఎక్కడ ఉన్నాయని ప్రశ్నించారు. నగరంలోని జేఎన్ రోడ్డులో మద్యం దుకాణం పెట్టారని, దానిని అక్కడ నుండి వెంటనే తొలగించాలని భరత్ డిమాండు చేశారు.

## స్కేటింగ్ పోటీలలో

# సత్తా చాటిన వీవర్స్ కాలనీ

- రివర్ రింగ్ రోలర్ స్కేటింగ్ అకాడెమీ విద్యార్థులు




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఈ నెల 18,19,20 తేదీలలో కాకినాడలో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ జి ఎఫ్ ఐ) స్టేట్ పోటీలలో స్థానిక వీవర్స్ కాలనీకి చెందిన స్కేటింగ్ పార్క్ రివర్ రింగ్ రోలర్ స్కేటింగ్ అకాడెమీ (ఆర్ ఆర్ ఆర్ ఎస్ ఏ) విద్యార్థిని విద్యార్థులు తమ సత్తా చాటారు. క్వాడ్ బాలుర విభాగంలో నెలూరి నిఖిలేశ్వర్ 2 బంగారు పతకాలు సాధించగా, క్వాడ్ బాలికల విభాగం అండర్ -14లో ఉంగరాల హారిక వెండి పతకం కాంస్య పతకం సాధించింది. అదేవిధంగా కాకినాడలో జరిగిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ టోర్నమెంట్ లో కూడా విజయం సాదించారు. అంతేకాదు, డిసెంబరు నెలలో ఢిల్లిలో జరగబోయ జాతియ స్థాయి పోటిలతో పోటీలకు నిఖిలేశ్వర్, హారిక ఎంపిక అయ్యారని కోచ్ (సీనియర్ ) కెల్లా నాగబాబు, స్కేటింగ్ కోచ్ కెల్లా లక్ష్మణ తెలిపారు. విజేతలను వీవర్స్ కాలనీ "స్కేటింగ్ పార్క్ (ఆర్ ఆర్ ఆర్ ఎస్ ఏ) పెసిడెంట్ పరిమి వాసు, మునిసపల్ కమిషనర్ కేతన గార్గ్ అభినందిస్తూ, జాతీయ స్థాయి పోటీలో కూడా విద్యార్థులు విజయం సాదించాలని ఆకాంక్షించారు. తమ పిల్లలకు శిక్షణ ఇచ్చిన సీనియర్ స్కేటింగ్ కోచ్ కెల్లా నాగబాబు, కెల్లా లక్ష్మణ లవిద్యార్థి విద్యారులు తల్లితండ్రులు కూడా అభినందించారు.

# నీతి నిజాయితీకి ప్రతి రూపం పంతం

- మూగ జీవాల ప్రేమికుడు సేవామూర్తి కొండలరావు - పేద విద్యార్థులకు విద్యా ప్రదాత - స్నేహానికి ప్రాణమిచ్చే స్నేహశీలి అజాత శత్రువు

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** నీతికి నిజాయితీకి ప్రతిరూపం పంతం సత్యనారాయణ చారిట్రబుల్ ట్రస్ట్ చైర్మన్ పంతం కొండలరావు పర్యావరణ ప్రేమికుడు మూగజీవాల జీవన సంరక్షణకై తన ఫ్రెండ్ సర్కిల్ తో రాజమహేంద్రవరంలో వాటిని రక్షించే కార్యక్రమాన్ని నిర్వహిస్తూ అందరికీ మూగజీవాలను రక్షించేలా వినూత్న కార్యక్రమం చేపట్టారు. నగరంలో పర్యావరణాన్ని కాపాడటానికి మొక్కలు నాటే కార్యక్రమం కార్తీకమాసంలో ఆధ్యాత్మిక నగరంగా పేరుగాంచిన రాజమహేంద్రవరంలో కోటి దీపోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి రాష్ట్రవ్యాప్తంగా ఒక ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమంగా పేరుగాంచిన కార్యక్రమం కోటి దీపోత్సవ కార్యక్రమం కూడా కొండలరావుకే దక్కుతుంది. ఎంత సంపాదించిన అంత ఒదిగి ఉండాలనే ఆశయంతో చిన్నపిల్ల వాడి దగ్గర నుండి పెద్దల వరకు గౌరవిస్తూ ప్రతి ఒక్కరి మనసులో ఒక చిరస్థాయిగా నిలిచిపోవాలనే ఆశయంతో ప్రయాణం సాగిస్తున్నారు. నగరంలో తన తల్లిదండ్రుల పేరిట సీతంపేటలో గ్రంధాలయం ఏర్పాటు చేసి కోటిలింగాల దేవస్థానంలో సంబంధించిన పందిరి మహాదేవుడు సత్రములో భక్తులకు ఉచితంగా రూములు ఏర్పాటు చేసిన ఘనత కొండలరావు దే... జన్మనిచ్చిన తన తల్లి దండ్రుల పేరిట తను నివసిస్తున్న ప్రాంతంలో ఒక మున్సిపల్ స్కూల్‌ను ప్రభుత్వ సహకారంతో పాటు తన వంతుగా పాఠశాల నిర్మాణానికి సహకరించన దాతృత్వం కలిగిన వ్యక్తి కొండలరావు రాజకీయంగా కూడా కొండలరావుకి





నగరంలో విజేతగా తప్ప ఓటమి వ్యక్తిగా ఇప్పుడు పేరు లేదు. తన జీవితంలో ఎప్పుడు విజేతగా ఉండాలని ఆశయంతో ఎప్పుడు ఓటమికి దూరంగా ఉంటూ విజయానికి దగ్గరగా ఉంటూ తన విద్యార్థి దశ నుండి నాయకత్వ లక్షణాలతో తన జీవితాన్ని ప్రారంభించి రాజకీయంగా ఒక కార్పొరేటర్ స్థాయి నుండి ఒక మేయర్ స్థానానికి ఎదిగిన ఎటువంటి విమర్శలకు తావు లేకుండా రాజకీయంగా కూడా అతను నిజాయితీగా నగరానికి సేవలందించిన వ్యక్తిగా పేరుగాంచిన ఘనత కొండలరావుకే దక్కుతుంది. మూగజీవాల రక్షణకై ఆహారాన్ని తమ వంతు అందిస్తూ కొండలరావును ఆదర్శంగా తీసుకుంటూ సమాజంలో తమ వంతూ బాధ్యతగా సేవా కార్యక్రమాల్లో పాల్గొనేలా కృషి చేస్తున్న ఒక్కరికి సేవా కార్యక్రమాల్లో పాల్గొనేలా ఆలోచన చేస్తున్న వ్యక్తి నేడు జన్మదినం సందర్భంగా విశ్వంవాయిస్ తెలుగు దినపత్రిక ఎడిటర్ ఖండవెల్లి జాన్ సునీల్ కుమార్ సీసీసీ ఛానల్ మేనేజింగ్ డైరెక్టర్ పంతం కొండలరావుకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రతి ఒక్కరికీ బీఎల్ఎస్ శిక్షణ అవసరం

- డాక్టర్ తాటికొండ చంద్రమౌళి





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రతీ ఒక్కరూ బేసిక్ లైఫ్ సపోర్ట్(బీఎల్ఎస్)శిక్షణలో తర్ఫీదు పొంది ఉండడం ఎంతో అవసరమని రాజమండ్రి అడ్వాన్స్ క్రిటికల్ కేర్ (ఆర్ఏసీసీ) హాస్పిటల్ వైద్య నిపుణులు డాక్టర్ తాటికొండ చంద్రమౌళి అన్నారు. గురువారం కమ్యూనిటీ పారామెడిక్స్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్) రాజమండ్రి శాఖ ఆధ్వర్యంలో హుక్కుంపేట గోదావరి రుచులు కాన్ఫరెన్స్ హాల్ నందు రాజమండ్రి శాఖ అధ్యక్షులు అబ్దుల్ రహమాన్ ఖాన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సహాయ కార్యదర్శి కే జనార్ధన్, రాష్ట్ర మీడియా కన్వీనర్, జిల్లా అధ్యక్షులు బళ్ళా శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి పీ దేవానందం, జిల్లా కోశాధికారి పీచిన్ని, మండల కార్యదర్శి మట్టా రమేష్, కోశాధికారి యు.ప్రసాద్ బాబు,ఏ సురేష్ బాబు,సుంకర శ్రీనివాస్, కె.లక్ష్మీనారాయణ, బాబూజిలతో పాటు సభ్యులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.అనంతరం డాక్టర్ చంద్రమౌళిని,ఇటీవల జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన వీబీటీ రాజు,జాతీయ ఉపాధ్యక్షులుగా ఎన్నికైన తోరాటి ప్రభాకరరావు, జాతీయ సహాయ కార్యదర్శిగా ఎన్నికైన కె జనార్ధన్‌లను సభ్యులు ఘనంగా సత్కరించారు.

# చెత్త తొలగించండి మహాప్రభూ !

**ఉండ్రాజవరం, విశ్వం వాయిస్ న్యూస్:** మండలంలోని సూర్యారావు పాలెం, పొలిమేరల మూడు వైపులా పేరుకుపోయిన చెత్తను తొలగించాలని స్థానిక నివాసితులు పాలకులను వేడుకుంటున్నారు. ఒకవైపు నిర్మాణం అవుతున్న సచివాలయ నూతన భవనం, మరోవైపు ఉన్నత పాఠశాల ల మార్గమధ్యంలో ప్రధాన రహదారిపై ఇరువైపులా చెత్త పేరుకు పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల తరచూ వర్షాలు కురుస్తుండడంతో చెత్త కుళ్ళిపోయి, దుర్గంధం విడుదల కావడంతో భరించలేకున్నామని పాఠశాల విద్యార్థులు పలువురు వాపోతున్నారు. పంచాయతీ అధికారులు, పాలకులు స్పందించి, చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.






# వజ్రాల వేటలో తమన్నా బిజీ!

మిల్కీబ్యూటీ సెకెండ్ ఇన్నింగ్స్ లోనూ ఫుల్ స్వింగ్లో దూసుకుపోతున్న సంగతి తెలిసిందే. స్టార్ హీరోల సరసన అవకాశాలు లేకపోయినా? తనదైన బ్రాండ్ తో కొత్త ఛాన్సులు ఒడిసి పట్టుకుంటుంది. సోలోగా బాక్సాఫీస్ వద్ద సత్తా చాటే ప్రయత్నాలు చేస్తోంది. ఓవైపు ఇలా సినిమాలు చేస్తూనే మరోవైపు ఐటం భామగానూ దూకుడు కొనసాగిస్తోంది. ఇటీవలే స్త్రీ -2లో ఐటం పాటతో మరోసారి మెరిసింది. ప్రస్తుతం ఓదెల-2%-%లో నటిస్తోంది. అలాగేసికిందర్ కా ముక్దర్ అనే సినిమాలోనూ తమన్నా నటిస్తోంది అన్న విషయం కన్ఫమ్ అయింది. ఇంతకాలం ప్రచారంలో ఉన్న వార్త ఇప్పుడు ఖరారైంది. చోరీకి గురైన 60 కోట్ల వజ్రాలు..ఓటమిని అంగీకరించని ఇన్ స్పెక్టర్ అనే వ్యాఖ్యల్ని జోడిచింది. దీంతో ఈ కథ వజ్రాల బ్యాక్ డ్రాప్ లో సాగుతుందని తెలుస్తోంది. రహస్యం, నేరం, సంకల్పం లాంటి అంశాలతో క్రైమ్ డ్రామా నేపథ్యంలో ఈ చిత్రాన్ని నీరజ్ పాండే తెరకెక్కిస్తున్నారు. అవినాష్ తివారీ, జిమ్మీ షెర్గిల్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. అయితే ఈ చిత్రాన్ని థియేటర్ లో కాకుండా ఓటీటీలోనే రిలీజ్ చేస్తున్నారు. ఇలా తమన్నా సినిమాల పరంగా బిజీగానే ఉంది. అలాగే వెబ్ సిరీస్ లు కూడా చేస్తోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే తెలుగు, హిందీల్లో కొన్ని వెబ్ సిరీస్ లు చేసిన అమ్మడు ప్రస్తుతం డార్లింగ్ పార్టనర్స్ అనే సిరీస్ చేస్తోంది. ఇక్కడ అమ్మడు మరింత బోల్డ్ పెర్మార్మెన్స్ తో అదర గొడుతుంది. తమన్నా బ్యూటీని వెబ్ సిరీస్ లు పర్ఫెక్ట్ గా హైలైట్ చేస్తున్నాయి. సినిమాల్ని మించి ఇక్కడ మరింత ఫేమస్ అవుతుంది. అలాగే వ్యక్తిగతంగానూ అమ్మడు సాపీగా సాగిపోతుంది. విజయ్ వర్మతో కొంత కాలంగా ప్రేమలోనూ మునిగి తేలుతోంది.

# కుమార్తెకు పెళ్లి చేసినా తగ్గేదేలే!



యాక్షన్ కింగ్ అర్జున్ కుమార్తె ఐశ్వర్యని స్టార్ హీరోయిన్ చేయాలని ఇండస్ట్రీకి తీసుకొచ్చాడు. పట్టత్తు యానై అనే తమిళ సినిమాతో లాంచ్ చేసాడు. ఆ తర్వాత కన్నడలో ప్రేమ బరహా అనే సినిమా చేయిం చాడు. అటుపై సొల్లి విడవ అనే చిత్రం చేసింది. ఇవేవి ఐశ్వర్య రాయ్ కి ఆయా ఇండస్ట్రీలో కొత్త అవ కాశాలు తెచ్చి పెట్టలేదు. దీంతో అక్కడ లాభం లేదనుకున్న అర్జున్ టాలీవుడ్ కి తీసుకొచ్చాడు. ఇక్కడ విశ్వక్ సేన్ హీరోగా తానే డైరెక్టర్ గా ఓ సినిమా లాంచ్ చేసాడు. బ్రదర్.. కాస్త జాగ్రత్తగానే.. అందులో కుమార్తెనే హీరోయిన్ గా ఎంపిక చేసాడు. తన కోసమే ఇక్కడ సినిమా మొదలు పెట్టాడు అన్నది అందిరకీ తెలిసిందే. అయితే ఆ సినిమా విశ్వక్ తో వివాదం కారణంగా మధ్యలోనే ఆగిపోయింది. ఈ క్రమంలో ఐశ్వర్యా అర్జున్ తమిళ నటుడు తంబిరామయ్య కుమారుడితో ప్రేమాయణం నడిపింది. విషయం ఇంట్లో చెప్పి ఒప్పించి అతడినే పెళ్లి చేసుకుంది. దీంతో కెరీర్కి ఇక ఫుల్ స్టాప్ పెడుతుందని అనుకున్నారంతా. కానీ తాజాగా మరో సినిమాలో హీరోయిన్ గా చేస్తుంది. సీతా పయనం అనే కన్నడ సినిమా చేస్తుంది. ఇందులో ఉపేంద్ర బంధువు నిరంజన్ అనే కుర్రాడు హీరోగా నటిస్తున్నాడు.

## సినీ వాయిస్

# అనూ బేబీకి ఈసారైనా సక్సెస్ దక్కుతుందా?



అవకాశాలు వచ్చినా, అదృష్టం కలిసి రాని అందాల భామల్లో అను ఇమ్మాన్యుయేల్ ఒకరు. తెలుగు, తమిళ, మలయాళ సినిమాల్లో నటించిన ఈ బ్యూటీకి ఆశించిన సక్సెస్ అందలేదు. పవన్ కళ్యాణ్, అల్లు అర్జున్, నాగచైతన్య, రవితేజ, నాని, శర్వానంద్, కార్తీ, శివ కార్తికేయన్ లాంటి స్టార్స్ సరసన నటించినా.. స్టార్ హీరోయిన్ గా మారలేకపోయింది. 'జపాన్' ఫ్లాప్ తర్వాత మళ్ళీ ఎక్కడా కనిపించని అనూ బేబీ.. ఎట్టకేలకు తెలుగులో మరో ఆఫర్ దక్కించుకుంది. ప్రముఖ నిర్మాత రాజ్ కందుకూరి తనయుడు శివ కందుకూరి హీరోగా తెరకెక్కుతున్న ఓ సినిమాలో అను ఇమ్మాన్యుయేల్ హీరోయిన్ గా ఎంపికైంది. ఈ చిత్రంలో ప్రముఖ సినిమాటోగ్రాఫర్ ఐ. ఆండ్రు బాబు డైరెక్టర్ గా పరిచయం కాబో తున్నారు. ఇప్పటికే సెట్స్ మీదకు వెళ్లిన ఈ మూవీ.. ప్రస్తుతం లండన్లో షూటింగ్ జరుపు కుంటోంది. తాజాగా మేకర్స్ ఈ ప్రాజెక్ట్ ను అఫిషియల్ గా అనౌన్స్ చేసి, సినిమాకు సం బంధించిన వివరాలు పంచు కున్నారు. ఇంతకు ముందెన్నడూ చూడని విధంగా రెండు ప్యారలల్ స్టోరీ లైన్స్ తో ఈ థ్రిల్లర్ సినిమా తెరకెక్కుతున్నట్లు తెలుస్తోంది. కర్మ సిద్ధాంతం ఇతివృత్తాలను అన్వేషించే ఈ చిత్రం ఎడ్జ్ ఆఫ్ ది సీట్ థ్రిల్లర్ ఎక్స్ పీరియన్స్ అం దిస్తుందని చిత్ర బృందం చెబుతోంది. డైరెక్టర్ ఐ ఆండ్రూ సినిమాటోగ్రఫీ నిర్వహిస్తున్న ఈ చిత్రానికి అనూప్ రూబెన్స్ సంగీతం సమ కూరుస్తున్నారు. కోటగిరి వెంకటేశ్వరరావు ఎడిటింగ్ చేస్తున్నారు. మైత్రీ ఆర్ట్స్, బిగ్ మూవీ మేకర్స్ సంస్థలు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. త్వరలోనే టైటిల్ ,ఫస్ట్ లుక్ రిలీజ్ చేస్తామని నిర్మాతలు తెలిపారు. ఇకపోతే అను ఇమ్మాన్యుయేల్ 'యాక్షన్ హీరో బిజు' అనే మలయాళ మూవీతో హీరోయిన్ గా పరిచయమైంది. 2016లో 'మజ్ను' సినిమాతో టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చింది. ఫస్ట్ మూవీ హిట్టయినప్పటికీ ఆ తర్వాత వరుసగా పరాజయాలు పలకరించాయి. 'కిట్టు ఉన్నాడు జాగ్రత్త', 'ఆక్సి జన్' 'అజ్ఞాతవాసి', 'నా పేరు సూర్య – నా ఇల్లు ఇండియా', 'శైలజా రెడ్డి అల్లుడు', 'మహాస ముద్రం', 'అల్లుడు అదుర్స్', 'ఊర్వశివో రాక్షసివో', 'రావణాసుర' వంటి చిత్రాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరి చాయి. తమిళ్ లో అను ఇమ్మాన్యుయేల్ నటించిన 'డిటెక్టివ్', 'నమ్మ వీట్టు పిళ్లై' సినిమాలు మాత్రం మంచి విజయాలు సాధించాయి. కానీ చివరగా వచ్చిన 'జపాన్' మూవీ డిజాస్టర్ ఫలితాన్ని అందు కుంది. ఇది తెలుగులోనూ ఫ్లాప్ అవడంతో అమ్మడు ఆఫర్స్ కు దూరమైంది. ఇప్పుడు శివ కందుకూరి సినిమాలో నటించే అవకాశం అందుకుంది. మరి ఈ చిత్రం అనూ బేబీకి ఎలాంటి విజయాన్ని అందిస్తుందో చూడాలి.

## చంద్రబాబుతోనే

# కాపులకు మేలు

## రాష్ట్ర బీసీ సంక్షే శాఖ మంత్రి సవిత




**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్**

కలుగుతుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్, చేనేత మరియు జౌళిశాఖామాత్యులు ఎస్.సవిత తెలిపారు. గడిచిన అయిదేళ్ల జగన్ పాలనలో కాపులకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తంచేశారు. తాడేపల్లిలోని కాపు కార్పొరేషన్ కార్యాలయాన్ని మంత్రి సవిత గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. కాపుల అభివృద్ధికి 2014-19 అప్పటి చంద్రబాబు నాయుడు అమలుచేసిన పథకాన్నింటినీ తరవాత జగన్ నిలిపేశారన్నారు. కాపు సామాజిక వర్గంలోని కాపు, తెలగ, బలిజ, ఒంటరి కులాలకు విద్య, ఉద్యోగావకాశాల్లో 5 శాతం రిజర్వేషన్లు అమలు చేశారన్నారు. అయిదేళ్లలో చంద్రన్న స్వయం ఉపాధి కింద 50 శాతం సబ్సిడీతో 1,63,081 మందికి రూ.1139.83 కోట్ల మేర రుణ సదుపాయం కల్పించారన్నారు. ఎంఎస్ఎంఈ పథకం కింద 2016-17 సంవత్సరంలో 265 గ్రూపుల్లో 1,060 మందికి రూ.26.50 కోట్లను అందజేశారన్నారు. చంద్రన్న విదేశీ విద్యా దీవెన పథకం కింద ఉన్నత విద్యను అభ్యసించిన 1,258 విద్యార్థులకు 111.76 కోట్లు మేర ఆర్థిక భరోసా కల్పించామన్నారు. చంద్రన్న విద్యోన్నతి పథకం కింద యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్, స్టాఫ్ సెలక్షన్, ప్రొబేషనరీ ఆఫీసర్లు, బ్యాంకు క్లర్కులు, ఆర్ఆర్ బి, ఇన్స్యూరెన్స్ ఆఫీసర్లు వంటి పోటీ పరీక్షలకు కాపులకు కోచింగ్ అందజే శామన్నారు. 2014-19 మధ్య కాలంలో 40 వేల మందికిపైగా కాపు యువతకు రూ. 35.14 కోట్లతో వివిధ అంశాల్లో శిక్షణ అందజే శామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 9 జిల్లా కేంద్రాల్లో కాపు భవన్లు, 421 మినీ కాపు భవన నిర్మాణాలు చేపట్టాలని అప్పటి టీడీపీ ప్రభుత్వం రూ.146.15 కోట్లు మం జూరు చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వం నిర్మాణాలను నిలిపేసి... నిధుల్ని వెనక్కి తీసుకుందని మంత్రి సవిత తెలిపారు. జగన్ హయాంలో అన్నింటా కాపులకు అన్యాయం ఆది నుంచి కాపుల అభ్యున్నతికి చంద్రబాబునాయుడు ఎంతో ప్రాధాన్యత ఇస్తూ వస్తున్నారని మంత్రి సవిత తెలిపారు. ఆ తరవాత వచ్చిన జగన్... కాపులను అణదొక్కారన్నారు. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అమలు చేసిన 5 శాతం రిజర్వేషన్లు అడ్డుకున్నారు. దీనివల్ల లక్షలాది కాపు యువతకు, విద్యార్థులకు తీవ్ర నష్టం కలిగిందన్నారు. కాపు కార్పొరేషన్ ను పూర్తిగా నిర్వీర్యం చేశారన్నారు. స్వయం ఉపాధి నిమిత్తం కాపులకు ఇవ్వాల్సిన రుణాలను నిలిపేశార న్నారు. ఏటా రూ.2 వేల కోట్లు ఇస్తామని 2019 ఎన్నికల ముందు మాటిచ్చిన జగన్...తరవాత మాట తప్పార న్నారు. ఇలా అన్నింటా కాపులకు జగన్ తీవ్ర అన్యాయం చేశారన్నారు.

కాపులకు మంచి రోజులు...

మరోసారి చంద్రబాబు అధికారంలోకి రావడంతో, కాపులకు మరోసారి మంచిరోజులు వచ్చాయని మంత్రి సవిత తెలిపారు. 2014-19 నాటి పథకాలన్నింటినీ మరోసారి అమలు చేయనున్నట్లు తెలిపారు. గడిచిన ఎన్నికల్లో కాపులకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయడానికి సీఎం చంద్రబాబు చిత్తశుద్ధితో ఉన్నారన్నారు. రాబోయే అయిదేళ్లలో రూ.15 వేల కోట్లు వెచ్చించడానికి సీఎం చంద్రబాబునాయుడు ప్రణాళికలు సిద్ధం చేశారన్నారు. కాపు భవనాల నిర్మాణాలతో యువతకు అన్ని విధాలా అండగా నిలిచేలా కార్యచరణ సిద్ధం చేశారని మంత్రి సవిత వెల్లడించారు. ఈ సమీక్షా సమావేశంలో ఎండీ ఎస్.కృష్ణమూర్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## డయేరియాతో చనిపోయిన వారి కుటుంబాలను

# పరామర్శించిన మాజీ సీఎం వైయస్ జగన్

**విజయనగరం, విశ్వంవాయిస్ న్యూస్** గుర్ల గ్రామం, మండలంలో ప్రత్యేక పరిస్థితులు చూసి, గమనిస్తే, చాలా ఆశ్చర్యం కలిగించే విషయాలు కళ్లెదుటే కనిపిస్తాయి. మా ప్రభుత్వ హయాంలో గ్రామ స్వరాజ్యం తీసుకొస్తే, ఆ గ్రామ స్వరాజ్యం ద్వారా గ్రామాలన్నీ సస్యశ్యామలంగా ఉంటే, ఈరోజు పరిస్థితి ఏమిటన్నది గమనించండి. నాడు వైయస్సార్సీపీ హయాంలో గ్రామాలు చూస్తే.. ప్రతి గ్రామంలో సచివాలయాలు కనిపించేవి. అక్కడే వివిధ శాఖల వారు పని చేస్తూ కనిపించే ఉద్యోగులు ఉండేవారు. బడి పిల్లలు చక్కగా నవ్వుతూ కనిపించేవారు. మన గ్రామంలో డిజిటల్ లైబ్రరీలు కనిపించేవి. సచివాలయాల్లో పంచాయతీరాజ్ శాఖలో పని చేసే వాళ్లు కనిపించే వాళ్లు. అక్కడే విద్యా శాఖ చూసే వాళ్లు కూడా కనిపించేవారు. గుర్ల మండలం, గ్రామంలో జరిగింది ప్రజలంతా గమనించమని కోరుతున్నాను. రాష్ట్రంలో పరిస్థితి గమనించమని కోరుతున్నాను. గతంలో గ్రామ సచివాలయంలో పంచాయతీరాజ్, విద్యా శాఖ, ఇంజనీరింగ్ అసిస్టెంట్స్, ఏఎన్ఎం, అగ్రికల్చర్, సర్వే, పృశు సంవర్థకశాఖ సిబ్బంది కనిపించేవారు. నాలుగు అడుగులు వేస్తే, విలేజ్ క్లినిక్స్ కనిపించేవి. అక్కడే రోజంతా, వారంలో ఏడు రోజుల పాటు, అక్కడే నివాసం ఉండే సీహెచ్ఓలు కనిపించేవారు, వారికి అనుసంధానంగా ఏఎన్ఎంలు, వారికి రిపోర్ట్ చేస్తూ ఆశా వర్కర్లు కనిపించేవారు. విలేజ్ క్లినిక్స్తో పాటు, ఒక పటిష్టమైన వ్యవస్థ ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ నడిచేది. పీహెచ్సీలు, విలేజ్ క్లినిక్స్ను అనుసంధానం చేసి, పీహెచ్సీల్లో డాక్టర్ల సంఖ్యను పెంచి, ప్రతి గ్రామానికి 15 రోజులకు డాక్టర్లు వచ్చే వ్యవస్థ. అదే గ్రామంలో నాడు-నేడుతో బాగుపడిన స్కూళ్లు. రైతన్నలను చేయి పట్టించుకుని నడిపించే వ్యవస్థ రైతు భరోసా కేంద్రాలు కనిపించేవి. చక్కగా ఈ-క్రాపింగ్ జరిగేది. రైతులకు ఉచిత పంటల బీమా అందేది. రైతులకు సకాలంలో పెట్టుబడి సహాయం అందేది. గ్రామ స్వరాజ్యం ఎలా తయారైంది అని చెప్పడానికి గుర్ల గ్రామం ఒక ఉదాహరణ. ఒకరు కాదు, ఇద్దరు కాదు. ఏకంగా 14 మంది చనిపోయిన పరిస్థితి. నీరు బాగాలేక, డయేరియా వచ్చి చనిపోయారు. ఇదే గ్రామానికి సంబంధించి, జగన్ అనే వ్యక్తి అక్టోబరు 19న ట్వీట్ చేస్తే తప్ప, ఇక్కడ 14 మంది చనిపోయారని చెప్పని పరిస్థితి. ఇదే గ్రామంలో సెప్టెంబరు 20వ తారీఖున, అంటే 35 రోజుల కిందట, ఇదే మండలంలోని పెనుబర్తిలో ఒక వ్యక్తి



చనిపోయాడు. తొలి డయేరియా కేసు నమోదైంది. అయినా ఎవరూ పట్టించుకోని పరిస్థితి. ఎవరూ స్పందించని పరిస్థితి. అక్టోబరు 12 వచ్చేసరికి డయేరియా మరింత విజృంభించింది. గుర్ల, కోట గుంద్రేడు, గోషాడ, నగలవలస గ్రామంలో డయేరియా ఉధృతంగా ప్రబలింది. డయేరియా వల్ల ఏకంగా 14 మంది చనిపోయారు. అక్టోబరు 19న జగన్ ట్వీట్ చేస్తే తప్ప, ప్రభుత్వం నుంచి స్పందన లేదు. ఆ తర్వాత ప్రభుత్వం కదిలిందా? అంటే అదీ లేదు. కలెక్టర్ అంటాడు కేవలం ఒకరే చనిపోయాడని. అలా దీన్ని తక్కువ చేసి చూపే ప్రయత్నం చేశారు. మంత్రులు, అధికారులు ఆ ప్రయత్నం చేశారు. ఎవరూ డయేరియాతో చనిపోలేదని చెప్పే కార్యక్రమం చేశారు. తీరా చూస్తే, అక్టోబరు 24 వచ్చేసరికి చూస్తే, 14 మంది చనిపోయారని తేలింది. ఇష్యూ పెద్దది కావడంతో, సీఎం చంద్రబాబు కూడా ఒప్పుకోక తప్పలేదు. ఇక్కడ డయేరియాతో 8 మంది చనిపోయారని చెప్పారు. ఇక్కడికి వచ్చిన డిప్యూటీ సీఎం 10 మంది చనిపోయారని చెప్పారు. తీరా, ఇక్కడికి వచ్చిన తర్వాత ప్రజలకు కనీసం క్షమాపణ చెప్పి, జరిగిన తప్పును సరిదిద్దడం లేదు.

పక్కనే చంపానది ఉంది. దాంట్లో నీళ్లు దారుణ పరిస్థితిలో ఉన్నాయి. చంపానది మీద ఈ మండలానికి సంబంధించి సమగ్ర రక్షిత మంచినీటి సరఫరా పథకం (సీపీడబ్ల్యూఎస్).. చంద్రబాబు వచ్చిన తర్వాత, ఈ 5 నెలల్లో కనీసం మెయింటెనన్స్ రెన్యూవల్ కూడా చేయలేదు. దాని ఫిల్టర్లు మార్చారా? లేదా? కనీసం క్లోరినేషన్ జరిగిందా? అన్న కనీసం ఆలోచన కూడా చేయలేదు.

**విశ్వంవాయిస్ తెలుగుదినపత్రికలో వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు**

- భక్తి వాయిస్
- బిజినెస్ వాయిస్
- కెరీర్ వాయిస్
- సినీ వాయిస్
- క్రైం వాయిస్
- క్రీడా వాయిస్
- హెల్త్ వాయిస్
- కిడ్స్ వాయిస్
- కిసాన్ వాయిస్
- సక్సెస్ వాయిస్
- తీర్పు వాయిస్
- వనిత వాయిస్
- విద్యా వాయిస్

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No3-168, Pedda Brahmangarveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph: 09246033999, 9238823333, 8099966647, Printed at Kumar Publications, H.No 9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com